ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -272 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 17 జనవరి 2026

# కాకినాడలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్లాంట్

## నేడు శంకుస్థాపన చేయనున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

**రూ.13 వేల కోట్ల పెట్టుబడితో ఏఎమ్ గ్రీన్ సంస్థ ఏర్పాటు**

**ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,600 మందికి ఉపాధి అవకాశాలు**

**హరిత ఇంధన రంగంలో దేశంలోనే కీలక ముందడుగు**




అమరావతి,**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హరిత ఇంధన (క్లీన్ ఎనర్జీ) రంగంలో ఒక చరిత్రాత్మక అధ్యాయానికి శ్రీకారం చుడుతోంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే భారీ పరిశ్రమకు కాకినాడ వేదిక కాబోతోంది. (జనవరి 17) ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. గ్రీన్‌కో గ్రూప్‌కు చెందిన ఏఎమ్ గ్రీన్ సంస్థ సుమారు రూ.13 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఏడాది క్రితమే ప్రభుత్వం అనుమతులు ఇవ్వగా, ఇప్పుడు ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చనుంది.మిగతా 2లో...

# ఏఐతో జాగ్రత్త

**అది సంపన్నుల ఆయుధం**


**భవిష్యత్తుకు భారీ ముప్పు**

**టెక్ నిపుణులకు తొలగింపు భయాలు**

**మంచి కంటే కీడే ఎక్కువ**

**: ఏఐ పితామహుడు హింటన్ హెచ్చరిక**



న్యూఢిల్లీ :**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):** ప్రస్తుతం ఎక్కడ విన్నా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) మాటే వినబడుతున్నది. ప్రతి ఒక్కరూ దీని గురించి తెలుసుకోవాలనే ఆరాటం, దీని మీద ఆధారపడి పనిని సులువు చేసుకుంటున్న తీరు కనబడుతుంది. ప్రస్తుతం టెక్ ప్రపంచంలో ఏఐ పరుగులు పెడుతోంది. ఈ ఏఐతో మంచి కంటే కీడే ఎక్కువగా ఉందనే ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతోన్న వేళ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పితామహుడు, నోబెల్ బహుమతి గ్రహీత జెఫ్రీ ఎవరెస్టు హింటన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో...

# భారత్ కు మరిన్ని రఫేల్ యుద్ధ విమానాలు... డీపీబీ గ్రీన్ సిగ్నల్

**114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదనకు ఆయుధ సేకరణ బోర్డు ఆమోదం**

**రక్షణ మంత్రి నేతృత్వంలోని డీఏసీ ముందుకు వెళ్లనున్న ఫైల్**

**వచ్చే నెలలోనే భారత్, ఫ్రాన్స్ మధ్య తుది ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం**

**హైదరాబాద్‌లోని టాటా ప్లాంట్‌లో రఫేల్ ఫ్యూజ్‌లేజ్‌ల తయారీకి ఒప్పందం**



న్యూఢిల్లీ :**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):** భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఫ్రాన్స్‌కు చెందిన దసో ఏవియేషన్ నుంచి మరో 114 రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసే ప్రతిపాదనకు ఆయుధ సేకరణ బోర్డు (డీపీబీ) శుక్రవారం ఆమోదం తెలిపింది. భారత వాయుసేన (ఐఏఎఫ్) గత ఏడాది ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖకు అధికారికంగా ప్రతిపాదన పంపిన విషయం తెలిసిందే.రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, ఈ ప్రతిపాదన తదుపరి ఆమోదం మిగతా 2లో...

## మీ పాలనలో ఇంకెంతమంది బలి కావాలి

**గురజాలలో సాల్మన్ హత్యపై జగన్**



అమరావతి,**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):** గురజాల నియోజకవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్త సాల్మాన్ హత్యపై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. చంద్రబాబు.. మీరు పాలించడానికి అర్హులేనా?.. రాజకీయ కక్షలతో ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటారు? ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం,మిగతా 2లో...

## మరో ఇద్దరికి స్పీకర్ క్లీన్‌చిట్

**ఇంకా ముగ్గురిపై కొనసాగనున్న విచారణ**

**దానం రాజీనామా తప్పదా ?**



2లో.

# విద్య ద్వారానే జీవితాల్లో మార్పు

**నిరుద్యోగుల్ని బీఆర్ఎస్ మోసం చేసింది**

**వారి ఉద్యోగాలు పోతేనే.. మీకు ఉద్యోగాలొస్తున్నాయి**

**రెండేండ్లలో 70 వేల ఖాళీలు భర్తీ చేశాం**

**నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి**

**గ్రూప్ 3 అభ్యర్థులకు నియామక పత్రాలు ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):** ప్రజలకు పంచేందుకు భూముల్లేవనీ, విద్యను మాత్రమే అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేసిందని తెలిపారు. వివిధ శాఖల్లో గ్రూప్ 3 ఉద్యోగాలకు ఎంపికైన 1,370 మందికి శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మిగతా 2లో...

## 'స్టార్టప్ ఇండియా' మిషన్‌కు పదేళ్లు పూర్తి

**దేశ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు**

**దేశ యువత నిజమైన సమస్యలను పరిష్కరిస్తోందన్న మోదీ**

**పదేళ్లలో 500 నుంచి 2 లక్షలకు పైగా చేరిన స్టార్టప్‌లు**

**125కు పైగా యూనికార్న్‌లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్**

**స్టార్టప్‌లలో మహిళల భాగస్వామ్యం పెరిగిందన్న ప్రధాని**



2లో.

## గిరిజనులతో కలసి ఆడిపాడిన హోంమంత్రి అనిత

**కుటుంబ సభ్యుతలతో కలసి గ్రామం సందర్శన**

**వారి యోగక్షేములు తెలుసుకుని కలసి భోజనం**

**మంత్రి రాకతో ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్థులు**




2లో.

## తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్

**రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో అభివృద్ధి**

**క్యాంపు కార్యాలయంలో అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి,**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):** తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ కేంద్రం ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మిగతా 2లో...

# తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏరో స్పేస్-డిఫెన్స్, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రోన్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా, వారికి అన్ని విధాలా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు భవిష్యత్తులో ఏయే రంగాల్లో అవకాశాలు ఉంటాయో గుర్తించడంతో పాటు.. ఆయా రంగాల్లో వారిలో నైపుణ్యాన్ని పెంచడంపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని సీఎం తెలిపారు. వివిధ రంగాల్లో కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయన్నారు. ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ టెక్నాలజీ, ఏఐ-సైబర్ సెక్యూరిటీ, సెమీ కండక్టర్ల డివైజెస్-సెన్సర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, రూరల్ ఏరియా టెక్నాలజీ వంటి రంగాలు భవిష్యత్తులో కీలకం కానున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా పాలసీలు రూపొందిస్తోందని వివరించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే కంపెనీలను ప్రోత్సహిస్తోందని సీఎం తెలిపారు. దేశంలో తొలిసారిగా గ్రీన్ ఎనర్జీ రంగంలో.. గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ తరహాలో కొత్త ఆవిష్కరణలకు.. వివిధ స్టార్టప్ కంపెనీలకు రాష్ట్రం వేదికగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు భవిష్యత్తులో డిమాండ్ ఉన్న రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా.. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి అతి పెద్ద రీసెర్చ్ కేంద్రం అవసరమన్న సీఎం.. తిరుపతిలో ఏర్పాటు చేసే ఏపీ-ఫస్ట్ వ్యవస్థ ఆ అవసరాలను తీర్చేలా ఉండాలన్నారు. రాష్ట్రంలోని యువతకు సహకరించేలా పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. తిరుపతిలోని ఐఐటీ-ఐఐఎస్ఈఆర్ రెండు ప్రముఖ జాతీయ విద్యా సంస్థల కాంబినేషన్లో ఏపీ ఫస్ట్ ఏర్పాటు కానుందన్న చంద్రబాబు.. దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. ఏపీ ఫస్ట్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వంతోనూ సంప్రదింపులు జరపాలని సూచించారు.

# విద్య ద్వారానే జీవితాల్లో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పదేండ్లలో ఆ పార్టీ నేతలు సొంత లాభం చూసుకున్నారే తప్ప నిరుద్యోగులను పట్టించుకోలేదన్నారు. ఓయూ విద్యార్థులు ఉద్యమకారులై ప్రాణత్యాగాలు చేసి సాధించిన తెలంగాణలో వారొక్క కుటుంబమే బాగుపడిందని ఆరోపించారు. వారి ఉద్యోగాలు ఊడితే తమకు ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకుందని అన్నారు. 14 ఏండ్ల పాటు గ్రూప్-1 ఖాళీలు భర్తీ చేయకపోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఒకట్రెండు నోటిఫికేషన్లు ఇచ్చినా పేపర్ లీక్‌లతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విశ్వసనీయతను బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని వ్యాఖ్యానించారు.

తాము అధికారం చేపట్టిన తర్వాత టీజీపీఎస్సీని బలోపేతం చేసి విద్యావంతులను, నిష్ణాతులను సభ్యులుగా నియమించామని చెప్పారు. ఇటీవల గ్రూప్-1 నియామక పత్రాలు ఇచ్చే సమయంలో కూడా కోర్టుకు వెళ్లి కుట్రలు చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో 60 వేలు, రెండో ఏడాది 10 వేలు, మొత్తం రెండేండ్లలో 70 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని సీఎం తెలిపారు. "కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన మీరు మీ తల్లిదండ్రుల కండ్లల్లో సంతోషం నింపాలి. పుట్టిన బిడ్డ ప్రయోజకుడైతే వారి ఆనందా నికి అవధులుండవు. ఉద్యోగాలు భర్తీ చేయడం మా బాధ్యత. కానీ మీకు జీవితకాల విజయం. ఉద్యోగం మీ కుటుంబంలో భవిష్యత్ తరాలకు దిక్సూచిగా మారుతుంది. కేవలం వేతనం తీసుకునేది మాత్రమే కాదని.. ఉద్యోగం భావోద్వేగం అని గుర్తుంచుకోండి. తెలంగాణ పునర్నిర్మాణంలో కలిసి రావాలి. అందరు కలిసికట్టుగా పని చేస్తే ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తాం. రాష్ట్ర ప్రభుత్వంలో 10.5 లక్షల మంది ఉద్యోగులు వివిధ దశల్లో ఉన్నారు. వారి అడుగు జాడల్లో నడిచి సర్కార్‌కు మంచి పేరు తేవాలి" అని సీఎం వారికి దిశా నిర్దేశం చేశారు.

ఏ దేశమైనా, ఏ సమాజమైనా విద్యతోనే అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ మొదటి ప్రధాని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ మొదటి ప్రాధాన్యతగా విద్య, వ్యవసాయాన్ని తీసుకున్నారని గుర్తు చేశారు. దేశంలోని అన్ని యూనివర్సిటీలు, శ్రీశైలం, నాగార్జున సాగర్, ఎస్ఆర్ఎస్పీ లాంటి ప్రాజెక్ట్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. అయితే నేడు విద్య, ఆహారం అందరికీ అందుతున్నా నాణ్యమైనది దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది, 11 వేల ప్రయివేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. ఈ వ్యత్యాసం ఎందుకుంది? తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎందుకు ప్రయివేట్ స్కూళ్లలో చదివిస్తున్నారో ఆలోచించాలన్నారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నా మన పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని ఎందుకు అందించలేకపోతున్నామని ప్రశ్నించారు. ఈ క్రమంలో తమ సర్కార్ నాణ్యమైన విద్య, ఆహారాన్ని పిల్లలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. పిల్లలు తాము అభ్యసించిన విద్యలో నాణ్యత లేక పోతే అవకాశాలు కూడా దొరకవని హెచ్చరించారు. "రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది ఇంజనీరింగ్ పట్ట భద్రులు వస్తున్నా వారికి తగిన ఉద్యోగం రావడం లేదు. డిమాండ్ ఉంది. సరఫరా ఉంది. కాని స్కిల్స్ లేకపోవడమే కారణం. రేపటి రోజుల్లో స్కిల్స్ అభివృద్ధి చేయాలి. ఇవ్వడానికి భూముల్లేవు. కానీ విద్య ఒక్కటే మన జీవితాల్లో మార్పు తెస్తుంది. సీఎస్, డీజీపీ వరకు ఉద్యోగాలు అందరికి విద్య ద్వారానే వచ్చాయి. ప్రసుత్తం నియామక పత్రాలు అందుకుంటున్న 1,370 మందికి ఉద్యోగాలు విద్య వల్లనే వచ్చాయి. ఈ ప్రభుత్వానికి వారధులు, సారధులు మీరే. 2047 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను 30 ట్రిలియన్ డాలర్లకు తీసుకుపోవాలనేది కేంద్ర సర్కార్ లక్ష్యం.

అదే స్ఫూర్తితో తెలంగాణ ఎకానమిని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల మార్క్‌కు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దేశ జనాభాలో 2.5 శాతంగా ఉన్న మనం 5 శాతం ఎకానమిని అందిస్తున్నాం. 2047 నాటికి 10 శాతం అందించాలనేదే లక్ష్యం. ఈ లక్ష్య సాధనలో మీరందరూ నిబద్ధతతో పని చేయండి. విధుల్లో చేరిన రోజు ఎంత నిబద్ధతతో పని చేశారో.. అదే నిబద్ధతతో రిటైర్మెంట్ వరకూ పని చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి వారికి సూచించారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు తమ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేసిన వారి జీతంలోంచి 15 శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. "అశోక్‌నగర్ నుంచి ఉస్మానియా యూనివర్సిటీ వరకు ఏం జరుగుతుందో నాకు అవగాహన ఉంది. రాబోయే రోజుల్లో అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తాం. ప్రయివేట్‌లో సైతం భారీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం" అని సీఎం నిరుద్యోగులకు భరోసా ఇచ్చారు.

# కాకినాడలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్లాంట్

(మొదటి పేజీ తరువాయి)

**ప్లాంట్ విశేషాలు.. వేల ఉద్యోగాలు**

గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత టెక్నాలజీతో పనిచేసే ఈ ప్లాంట్ ద్వారా ఏటా 1 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియాను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాకినాడలో సుమారు 495 ఎకరాల విస్తీర్ణంలో, గతంలో నాగార్జున ఫెర్టిలైజర్స్ ఉన్న ప్రదేశంలో ఈ కొత్త ప్లాంట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2,600 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. 2027 చివరి నాటికి ఉత్పత్తి ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు చేపట్టనున్నారు. శనివారం ఉదయం 10:30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి, 11:20 గంటలకు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, అనంతరం ప్రసంగిస్తారు.

**పర్యావరణ హితం.. ప్రపంచానికి ఎగుమతులు**

బొగ్గు, సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలతో తయారు చేసే గ్రే, బ్లూ అమోనియాకు భిన్నంగా, ఈ గ్రీన్ అమోనియా ఉత్పత్తిలో ఎలాంటి కర్బన ఉద్గారాలు వెలువడవు. పూర్తిగా పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారంగా తయారయ్యే ఈ ఇంధనం పర్యావరణానికి ఏమాత్రం హాని కలిగించదు. ప్రపంచ దేశాలు కర్బన ఉద్గారాల తగ్గింపు లక్ష్యంగా పెట్టుకున్న ప్రస్తుత తరుణంలో, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా భవిష్యత్ ఇంధనాలుగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాకినాడ పోర్టుకు కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే ఈ ప్లాంట్ ఉండటం వల్ల, ఇక్కడ ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమోనియాను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేందుకు అద్భుతమైన అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఏఎమ్ గ్రీన్ సంస్థ జర్మనీకి చెందిన యూనిపర్ ఎస్ఈతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుతో పాటే, కాకినాడలోనే సుమారు రూ.2,000 కోట్ల వ్యయంతో 2 గిగావాట్ల సామర్థ్యం గల ఎలక్ట్రోలైజర్ తయారీ యూనిట్‌ను కూడా ఏఎమ్ గ్రీన్ సంస్థ ఏర్పాటు చేస్తోంది. మలేషియాకు చెందిన పెట్రోనాస్, సింగపూర్ జీఐసీ, యూఏఈకి చెందిన ఏడీఏఐ వంటి అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు.. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ హరిత ఇంధన పటంలో కీలక స్థానంలో నిలపనుంది.

# గిరిజనులతో కలసి ఆడిపాడిన హోంమంత్రి అనిత

**అనకాపల్లి, జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**

గిరిజన గ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి పర్యటించిన మంత్రి అనిత అక్కడి వరితో కలసి ఆడిపాడారు. వారితో కలసి భోజనం చేసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కోటవురట్ల మండలం గొట్టివాడ శివారులో ఉన్న మారుమూల గిరిజన గ్రామం అణుకులో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి.. గిరిజనులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కనుమ పండగ సందర్భంగా గిరిపుత్రులతో ఎంతో సంతోషంగా గడిపారు. గ్రామస్థులు మంత్రి అనితను 'అనితమ్మ.. మా గుండె' అంటూ కొనియాడారు. 'అనితమ్మ రావడం మాకు పెద్ద పండుగ' అని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ప్రాణాలు కోల్పోయినట్లు గిరిజనులు గుర్తుచేశారు. ఇప్పుడు రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రి అనితకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని పరిదేశమ్మ తల్లి ఆలయాన్ని మంత్రి అనిత దర్శించుకున్నారు. గిరిజనులతో ముఖాముఖి సంభాషణ జరిపి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అక్కడి ప్రజలను పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగారు. చిన్నారులతో ఆడుకుని.. వారికి పుస్తకాలు, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. గిరిజనులకు స్వయంగా భోజనాలు వడ్డించి, తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. మంత్రి కుమారుడు నిఖిల్.. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. మంత్రి అనిత, కుమారుడు నిఖిల్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆ గ్రామ యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. అనంతరం.. చిన్నారుల డ్యాన్స్‌ను అభినందించారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి అణుకు ప్రజలు బహూకరించారు. గ్రామస్థులతో మాట్లాడిన మంత్రి అనిత మాట్లాడుతూ.. 'మీతో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీ అందరితో కలిసి పండుగ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం. నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్నీ చేస్తాను. రూ. 2.50 కోట్లతో రోడ్డు మంజూరైంది. సంబంధిత ఆర్డర్ కాపీతోనే వచ్చాను. మీరంతా సంతోషంగా ఉండాలి. పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు చేయాలి' అని హోంమంత్రి చెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఈ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రేషన్ డిపో ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. త్వరలో సెల్ టవర్ స్థాపన చేస్తామని తెలిపారు. గ్రామంలో 20 మంది పిల్లలు ఇంటర్, డిగ్రీ వరకు చదివారన్న ఆమె.. ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. అణుకు గ్రామంలో ఒక్కో ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## స్టార్టప్ ఇండియాకు పదేళ్లు.. దేశ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు

భారత యువత ఆవిష్కరణలు, నూతన ఆలోచనలతో నిజమైన సమస్యలను పరిష్కరించే మార్గంలో పయనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని ప్రారంభించిన 'స్టార్టప్ ఇండియా' మిషన్ పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నాడు ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్ల ప్రయాణం కేవలం ప్రభుత్వ కార్యక్రమ విజయం మాత్రమే కాదని, లక్షలాది యువత కలలు సాకారమైన ప్రయాణమని ఆయన అభివర్ణించారు.

పదేళ్ల క్రితం దేశంలో 500 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 2 లక్షలకు పైగా చేరిందని ప్రధాని గుర్తుచేశారు. అప్పట్లో కేవలం నాలుగు యూనికార్న్‌లు (ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన స్టార్టప్) ఉంటే, ఇప్పుడు 125కు పైగా క్రియాశీల యూనికార్న్‌లు ఉన్నాయని, ఈ అద్భుతమైన వృద్ధి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని వివరించారు. ఈ ప్రగతితో భారత్, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. ఈ స్టార్టప్‌లు డీప్ టెక్, స్పేస్ టెక్, డ్రోన్ టెక్, క్వాంటం టెక్, అగ్రిటెక్, ఏఐ/ఎంఎల్ వంటి 50కి పైగా రంగాల్లో పనిచేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తున్నాయని ప్రధాని అన్నారు. వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కథనం ప్రకారం, ఈ స్టార్టప్‌లు దేశవ్యాప్తంగా 21 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలను సృష్టించాయి. స్టార్టప్ ఇండియా మిషన్‌లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని మోదీ అన్నారు. గుర్తింపు పొందిన స్టార్టప్‌లలో దాదాపు 45 శాతం వాటిలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ లేదా భాగస్వామి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా, సుమారు సగం స్టార్టప్‌లు నాన్-మెట్రో నగరాల్లోనే ఉండటం, ఆవిష్కరణల కేంద్రాలుగా టైర్-2, 3 నగరాలు ఎదుగుతున్నాయనడానికి నిదర్శనమన్నారు.

# మీ పాలనలో ఇంకెంతమంది బలి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా? అని ప్రశ్నించారు. ఇక, మీ కక్షల పాలన ఫలితంగా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన మా పార్టీ కార్యకర్త, ఒక దళితుడైనా మందా సాల్మన్ హత్యకు గురైన ఘటనపై మీరు ఏం సమాధానం చెప్తారు? అని క్వశ్చన్ చేశాడు. అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి హత్యచేస్తారా? అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ముమ్మాటికీ తమ పార్టీని భయ పెట్టడానికి మీరు, మీ పార్టీ నేతలు కొంతమంది పోలీసులు ద్వారా చేస్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, మీరు అజమాయిషీ చెలాయిస్తూ, ఊళ్లో మీకు గిట్టని వారు ఉంటే చంపేస్తామని మీ ఎమ్మెల్యే, మీ పోలీసుల బెదిరింపులతో పిన్నెల్లి గ్రామం నుంచి వందల మంది వైయస్సార్ పార్టీ కార్యకర్తల కుటుంబాలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని ఆరోపించారు. ఇదొక్కటే కాదు, అసెంబ్లీ ఎన్నికలు ముగిసింది మొదలు ఇలాంటి ఎన్నో ఘటనలు పల్నాడు సహా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అయితే, ఇంత జరుగుతున్నా సిగ్గు లేకుండా మారణకాండను ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా తమ జీవితాలను గడిపేలా చూడ్డం మీ బాధ్యత కాదా?.. అలాంటి బాధ్యతలను నిర్వర్తించడంలో మీరు విఫలం చెందడం, పైగా మీరే మీ కక్షల కోసం శాంతి భద్రతలను దెబ్బ తీసి హత్యా రాజకీయాలకు వెన్నుదన్నుగా నిలవడం దుర్మార్గమైన విషయం కాదా? అని ప్రశ్నించారు. మీరు ముఖ్యమంత్రిగా ఉండి చేస్తున్న రాజ్యాంగ ఉల్లంఘన కాదా? చంద్రబాబు.. హింసా రాజకీయాలకు పాల్పడుతున్న మిమ్మల్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరు.. తప్పకుండా ఇలాంటి ఘటనలకు మీరు మూల్యం చెల్లించాల్సి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.

# ఏఐతో జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

ఏఐ సంపన్నుల చేతుల్లో ఆయుధంగా మారుతుందనీ, తక్కువ పెట్టుబడితో ఇబ్బడి ముబ్బడిగా లాభాలు ఆర్జిస్తారనీ, అదే సమయంలో టెక్ నిపుణులను భారీగా తొలగిస్తారని స్పష్టం చేశారు. భవిష్యత్ టెక్ ప్రపంచ ఎలా ఉండబోతున్నదనేది హింటన్ వెల్లడించారు.

**ఇది పెట్టుబడిదారీ విధానం : హింటన్**

బ్రిటిష్-కెనడియన్ జాతీయుడైన జెఫ్రీ ఎవరెస్టు హింటన్ కంప్యూటర్ సైంటిస్టు, కాగ్నిటివ్ సైకాలజిస్టు, నోబెల్ బహుమతి గ్రహీత. ఏఐ న్యూరల్ నెట్‌వర్క్‌లపై చేసిన పరిశోధనలకు ఆయన ప్రసిద్ధి చెందారు. హింటన్ మాట్లాడుతూడ ఏఐ భవిష్యత్‌లో తీవ్ర ముప్పును కలిగించే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంపన్నులు, బడా పారిశ్రామికవేత్తలు ఏఐని ఉపయోగించి, ఉద్యోగుల సంఖ్యను అమాంతం తగ్గిస్తారనీ, కొత్త నియామకాలు నిలిపివేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనితో నిరుద్యోగం ఊహించని స్థాయికి చేరుకుంటుందనీ, అంచనాలకు అందని విధంగా కంపెనీల యజమానులు దండిగా లాభాలు సంపాదిస్తారన్నారు. ఫలితంగా కొద్ది మంది సంపన్నులుగా మారుతారనీ, 90 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగజారుతారని హెచ్చరించారు. ఇది ఏఐ తప్పిదం కాదనీ, పెట్టుబడిదారుల విధానం అని ఆయన వివరించారు.

**నిరుద్యోగం కంటే భారీ ముప్పు పొంచి ఉంది : హింటన్**

ఉదాహరణకు పదివేల మంది కష్టపడి ఒక అంశాన్ని నేర్చుకుంటే, దీనంతటినీ ఏఐ తక్షణమే నేర్చుకుంటుంది. ఏఐ తయారీ సంస్థలు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు గడించేలా సాంకేతికతకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చేశాయని హింటన్ అన్నారు. ఏఐ రాకతో ప్రారంభ దశలో నియమించుకునే గ్రాడ్యుయేట్ల ఎంపికలు తగ్గాయనీ, మున్ముందు పనిచేస్తున్న వారిని ఇంటికి పంపనున్నారని న్యూయార్క్‌కు చెందిన ఫెడరల్ రిజర్వ్ సర్వేలో వెల్లడయ్యిందని తెలిపారు. అయితే హెల్త్ కేర్ రంగంలో ఏఐ ప్రభావం అంతగా ఉండదన్నారు. ప్రస్తుతం ఏఐ వేగాన్ని గమనిస్తే 2026 తొలి నాళ్లలోనే నిరుద్యోగ సమస్య పెరుగుదలకు దారితీసే ప్రమాదముందని తెలిపారు. ఉద్యోగాల విషయాన్ని పక్కనపెడితే అంతకన్నా భారీ ముప్పు పొంచి ఉందని హింటన్ హెచ్చరించారు. లాభాల వేటలో పరుగెత్తే కంపెనీలు రక్షణ నిబంధనలను విస్మరించే అవకాశముందన్నారు. ఏఐతో మున్ముందు ఇంకా ఎన్ని పరిణామాలు చోటు చేసుకుంటాయో చెప్పడం కష్టమని, మంచి, చెడులు ఉన్నాయని హింటన్ అభిప్రాయపడ్డారు.

# భారత్ కు మరిన్ని రఫేల్ యుద్ధ విమానాలు... డీపీబీ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

కోసం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోలు మండలి (డీఏసీ) ముందుకు వెళ్లనుంది. అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగే భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ దీనికి తుది ఆమోదముద్ర వేయనుంది. అంతా సవ్యంగా జరిగితే వచ్చే నెలలోనే భారత్, ఫ్రాన్స్ మధ్య ఈ ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉంది. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రభుత్వాల మధ్య ఈ కొనుగోలు ప్రక్రియ జరగనుంది. ఇదిలా ఉండగా, భారత నౌకాదళం కోసం రూ.63,000 కోట్ల విలువైన 26 రఫేల్-మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు గతేడాది ఏప్రిల్‌లో భారత్, ఫ్రాన్స్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా 22 సింగిల్-సీటర్ యుద్ధ విమానాలు, నాలుగు ట్విన్-సీటర్ శిక్షణ విమానాలు 2031 నాటికి అందనున్నాయి.

మరోవైపు, దేశీయంగా విమానయాన తయారీ రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో డసో ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ మధ్య ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం, హైదరాబాద్‌లోని టాటా ప్లాంట్‌లో రఫేల్ విమానాల ఫ్యూసిలేజ్‌లను తయారు చేయనున్నారు. 2028 ఆర్థిక సంవత్సరం నుంచి ఇక్కడ ఉత్పత్తి ప్రారంభం కానుంది.

# మరో ఇద్దరికి స్పీకర్ క్లీన్‌చిట్

హైదరాబాద్**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**

తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో మరో ఇద్దరికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో ఒకరోజు ముందే తీర్పు ప్రకటించారు. ఇంకా ముగ్గురిపై విచారణ కొనసాగుతున్నది. మొత్తం పది మంది శాసన సభ్యులకుగాను స్పీకర్ ఇప్పటికే ఏడుగురికి అనర్హత విషయంలో క్లీన్‌చిట్ ఇచ్చినట్టయింది. పార్టీ మారినట్టు ఏలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. వారంతా బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నట్టు తీర్పులో పేర్కొన్నారు. ఈ ఫిరాయింపుల వ్యవహారం తెలంగాణలో రాజకీయంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సంక్రాంతి పండుగ రోజైన గురువారం పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్యపై బీఆర్ఎస్ అనర్హత పిటిషన్లను స్పీకర్ తిరస్కరించారు. పార్టీ మారినట్టు ఆధారాల్లేవనీ, వీరిద్దరిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్టు ఆయన తేల్చారు. అలాగే ఇంతకుముందు ఐదుగురిపై కూడా స్పీకర్ ఇలాంటి నిర్ణయమే తీసుకున్న విషయం తెలిసిందే. కాగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచిన 10 మంది ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య తదితరులు 2024 లో కాంగ్రెస్‌లో చేరినట్టు బీఆర్ఎస్ ఆరోపించిన విషయం విదితమే. అంతేగాక వీరిపై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి తదితరులు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పై అనర్హత వేటు వేయాలని కోరారు. అయితే స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించింది. తాజాగా శుక్రవారం మరో రెండు వారాల సమయం ఇస్తూ సుప్రీం ఆదేశాలిచ్చింది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు తప్పకపోవచ్చనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జరుగుతున్నది. దానం పార్టీ మారడమేగాక సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున లోక్‌సభ బరిలో నిలిచి ఓడిపోయారని బీఆర్ఎస్ వర్గాలు అంటున్నాయి. దీంతో ఆయన పరిస్థితి ప్రస్తుతం అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. గెలిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకున్న దానం నాగేందర్, ఇప్పుడు పదవీగండాన్ని ఎదుర్కొంటున్నారు. అలాగే కడియం శ్రీహరి సైతం తన కూతురు కడియం కావ్య వరంగల్ నుంచి ఎంపీగా పోటీ చేసిన సందర్భంగా ఆమె నామినేషన్ పత్రంలో సంతకం పెట్టారు. ఇది కూడా ఆయన పదవికి ముప్పుతెస్తుందనే ప్రచారం రాజకీయ విశ్లేషకుల్లో జోరుగా జరుగుతున్నది.

## ఏపీ రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ను నాయకులతో కలిసి ఆవిష్కరణ చేసిన జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు.



**పాములపాడు జనవరి 16 రిపబ్లిక్ న్యూస్:-**మండల కేంద్రమైన పాములపాడులో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్-2026 లను జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, మండల నాయకులు సి.ధర్మయ్య, జె.మద్దిలేటి, శ్రీశైలం రజక సత్రం కమిటీ మెంబర్ కదుమూరి.గోపాల్, రమేష్, లింగస్వామి, మధు, పుల్లయ్య, నాగన్న, తిక్కస్వామి, మహేష్, కళ్యాణ్, చిన్న లింగస్వామి, నారాయణ, చిన్న రామకృష్ణ, తదితరులతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం-2026 అందరికీ మంచి జరగాలని, అందరూ అభివృద్ధి పథంలో సుఖ సంతోషాలతో జీవించాలని, అందులో నేనుండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ అందరికీ పేరుపేరునా నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కర్నూలు బస్టాండ్‌లో బంగారు ఆభరణాల చోరీ కేసు ఛేదన

## మహారాష్ట్రకు చెందిన ఇద్దరు మహిళా దొంగల అరెస్ట్ 9 తులాల బంగారం చోరీ, రిమాండ్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 16)**
కర్నూల్ బస్టాండ్‌లో గత నవంబర్ 30వ తేదీన జరిగిన బాగ్ లిఫ్టింగ్ చోరీ కేసును కర్నూల్ 4వ పట్టణ పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు పాల్పడిన మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ఇద్దరు మహిళా దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ విక్రమ సింహ వెల్లడించారు.కోయిలకుంట్లకు చెందిన శారదా అనే మహిళ తన భర్తతో కలిసి హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు వచ్చి, అక్కడి నుంచి కోయిలకుంట్లకు వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న సమయంలో ఈ చోరీ జరిగింది. ప్రయాణీకుల్లా బురఖాలు ధరించిన ఇద్దరు మహిళలు ఆమెకు సమీపించి, ఒకరు ఫుట్‌బోర్డ్‌పై నిలబడి గందరగోళం సృష్టించగా, మరో మహిళ ఆమె బ్యాగ్‌లోని వాలెట్‌ను చాకచక్యంగా దొంగలించింది. వాలెట్‌లో ఉన్న 9 తులాల బంగారు ఆభరణాలతో ఇద్దరూ అక్కడి నుంచి పరారయ్యారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అందుబాటులో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం తమిళనాడు, కర్ణాటక, విజయవాడ, విశాఖపట్నం తదితర



ప్రాంతాలకు సిబ్బందిని పంపించినప్పటికీ, తొలుత సరైన సమాచారం లభించలేదు.
సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా దొంగతనాలను అరికట్టేందుకు కర్నూల్ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందిని మఫ్టీలో విధుల్లో ఉంచారు. ఈ క్రమంలో ఇటీవల ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా బస్టాండ్‌లో తిరుగుతూ కనిపించడంతో, సిబ్బంది సుబ్బారాయుడు, ఈశ్వర్, మురళీధర్, జీనస్‌లు మహిళా పోలీసుల సహాయంతో వారిని అదుపులోకి తీసుకున్నారు.
విచారణలో వారు రోజీ సుల్తానా (45), షేక్ రఫీకా (65) గా గుర్తించబడగా, వీరిద్దరూ మహారాష్ట్రలోని అకోలా జిల్లా కేంద్రానికి చెందినవారిగా తేలింది. జీవనోపాధిగా పడువృత్తి చేస్తూ, వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి బాగ్ లిఫ్టింగ్ చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. గత సంవత్సరం జనవరి నెలలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో కూడా వీరిపై కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.నవంబర్ 30న కర్నూల్ బస్టాండ్‌లో 9 తులాల బంగారు ఆభరణాల చోరీకి పాల్పడింది కూడా వీరేనని నిర్ధారించామని తెలిపారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను హైదరాబాద్‌లోని చార్మినార్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తికి విక్రయించినట్టు సమాచారం లభించడంతో, చోరీ సొత్తు రికవరీ కోసం ఒక ఎస్సైతో పాటు సిబ్బందిని హైదరాబాద్‌కు పంపినట్టు తెలిపారు.
ఈరోజు నిందితులైన ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, వారిని రిమాండ్‌కు ఆదేశించి కర్నూల్ సబ్ జైలుకు తరలించినట్టు సీఐ విక్రమ సింహ వెల్లడించారు.

# క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

## ప్రతిభగల క్రీడాకారులే దేశానికి గర్వకారణం -మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 16)**
ప్రతిభగల క్రీడాకారులను గుర్తించి, క్రీడలను ప్రోత్సహించడమే టీజీవి సంస్థల ప్రధాన లక్ష్యమని మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆత్రేయపురంలో నిర్వహించిన జాతీయస్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో టీజీ వెంకటేష్ కర్నూలు బోటింగ్ క్లబ్ జట్టు పాల్గొని ద్వితీయ స్థానం సాధించిన సందర్భంగా, శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో క్రీడాకారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, తాను మంత్రిగా ఉన్న సమయంలో నగరవనం చెరువు అభివృద్ధికి కృషి చేశామని గుర్తు చేశారు. టీజీవి డ్రాగన్ బోట్ క్లబ్ క్రీడాకారులు ప్రతిభ చూపుతూ జాతీయస్థాయిలో రాణించడం ఆనందకర



పరిణామమని అన్నారు. జట్టు సభ్యులందరికీ టీజీవి సంస్థల తరఫున స్పోర్ట్స్ కిట్లు, బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. క్రీడాకారులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో అంకితభావంతో సాధన చేస్తే క్రీడా రంగంలో ఉన్నత



స్థాయికి చేరుకోగలరని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఎస్సీ వాటర్ స్పోర్ట్స్ శిక్షకుడు చంద్రశేఖర్, రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ శెట్టి, ఉపాధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాకొత్తూరు సుబ్రహ్మణేశ్వరుడు గ్రామోత్సవం.



**పాణ్యం ప్రతినిధి . జనవరి 16.(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి గ్రామోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం శ్రీ స్వామివారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం గ్రామ పెద్దలు, ప్రజలు, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా బాజా భజంత్రీలు, డప్పు వాయిద్యములు, బాణా సంచారంతో గొప్ప ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, ప్రధాన అర్చకులు వీరస్వామి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రఫీ, గ్రామ పెద్దలు, ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు

# సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

## సిపిఐ మండల కార్యదర్శి ఏ రమేష్

**ఓర్వకల్లు ప్రతినిధి, జనవరి 16, ( రిపబ్లిక్ న్యూస్)**
జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ ఓర్వకల్లు మండల కార్యదర్శి ఏ రమేష్ పిలుపునిచ్చారు శుక్రవారం నాడు మండల కేంద్రంలోని ఏ బి బర్ధన్ కార్యాలయంలో జరిగిన ఓర్వకల్లు మండల ముఖ్య సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తీర్మానించి పోరాటాలు కొనసాగించిన మొట్టమొదటి పార్టీ సిపిఐ అని అలాంటి పార్టీ 2025 డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు పూర్తి 101 వ సంవత్సరంలోకి అడిగి పెట్టిందని ఈ




100 సంవత్సరాలలో పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు కూడా సాగించి అనేక హక్కులను సాధించిందని దున్నేవాడికే భూమి కావాలని నైజాం నిరంకుశపానికి వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అలాంటి పార్టీ శత జయంతి ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న ఖమ్మం మహానగరంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలో గత వైభవాలను కొనియాడుతూ భవిష్యత్తులో బిజెపి మతోన్మాద




రాజకీయాలకు ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు నాంది కానుంది కావున మహాసభకు ఈ ఓర్వకల్లు మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు బాబు, సంజీవ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు, అనంతరం పార్టీ సభ్యులకి సభ్యత కార్డులు అందజేయడం జరిగింది.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 16 రిపబ్లిక్ న్యూస్**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. అనంతరం రాహుకాల సమయంలో భక్తుల సమక్షంలో అమ్మవారిని అభిషేకించారు రాహుకాల అమ్మవారిని అభిషేకించడం వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందన్న భక్తుల విశ్వాసం దీంతో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. దేవస్థానం ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం, ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.



## ఏపీ ఆర్ విడిఎస్ నూతన జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు కు ఘనంగా సన్మానం చేసిన ప్రజాసంఘాల నాయకులు కే.అంకన్న ఎం.వెంకట రమేష్ బస్తిపాటి. మౌలాలి.

**పాములపాడు జనవరి 16 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడులోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో, ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నూతన జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన వి.రామకృష్ణుడు కు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవాసమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకట రమేష్, రాష్ట్ర రజక సంక్షేమ సంఘం మాజీ కార్యదర్శి బస్తిపాటి మౌలాలి లు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా ఎంపికైన వి.రామకృష్ణుడు కు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ



సేవాసమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకట రమేష్, రాష్ట్ర రజక సంక్షేమ సంఘం మాజీ కార్యదర్శి బస్తిపాటి.మౌలాలి లు రజక సంఘం జిల్లా నాయకులు సి.ధర్మయ్య, జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎం.రాజు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, రజక వృత్తిదారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జె.నరసింహులు, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి, మైనార్టీ సంఘం నాయకులు షేక్.మక్బూల్ , తదితర నాయకులతో కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## కడపలో జరుగబోయే అతిపెద్ద దీన్- ఎ- తబ్లిగ్ ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఫరూక్.



**కడప జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
కడప నగరంలో జనవరి 23, 24, 25 తేదీల్లో నిర్వహించబడనున్న దీన్-ఎ-తబ్లిగ్ ఇస్తేమా కార్యక్రమస్థలాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ & మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రివర్యులు చీవీణ ఫరూక్ గారు స్వయంగా సభ స్థలికి చేరుకొని పరిశీలించారు.ఈ సందర్భంగా ఇస్తమా కమిటీ సభ్యులతో చర్చిస్తూ ఇస్తేమా ఏర్పాట్లపై సంపూర్ణ వివరాలు తెలుసుకుని ప్రస్తుత పనులను వేగవంతం చేయాలని వారికి సూచించారు.అదే విధంగా రాష్ట్రంలో జరుగుతున్న అతిపెద్ద ఇస్తేమా విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వ తరఫున అవసరమైన అన్ని సహాయ సహకారాలు తప్పక అందిస్తామని మంత్రి ఎన్ ఎండి ఫరూక్ కమిటీ సభ్యులకు హామీనిచ్చారు.

# ప్రకటనలకే పరిమితమైన పోలీసుల డ్రోన్ నిఘానీడ

## జోరుగా కోడి పందాలు - ఏరులై పారిన మద్యం.

**ఓబులవారిపల్లి జనవరి 16 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పలుచోట్ల కోడిపందాలు జోరుగా సాగాయి. సంక్రాంతి సంబరాలలో జనాలు ఉండగా,కోడి పందాలు, జూదగాల్ల జోరు పందాలతో మూడు రోజులు మద్యం మత్తులో కోడిపందాలు హాయిగా సాగాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. కోడిపందాల నిర్వహణ స్థానాల్లోనే బొమ్మ బొరుసు, లోపల బయట, బుడుగాట, చెక్క బొమ్మ వంటి ఆటలను నియోజకవర్గ పరిధిలోని నలుమూలల నుండి ఆటగాళ్లు వచ్చి పందాలు కాశారు. ఆ ప్రాంతాల్లోనే మినీ బార్ ను తలపించే ఏర్పాట్లతో మద్యం ఏరులై పారిందన్నారు, లక్షలాది రూపాయలు ఈ పందాలలో చేతులు మారాయని పల్లెలో చర్చించుకుంటున్నారు. కోడిపందాలలో గెలిచినవారు ఆనందంతోను ఓడిపోయిన వారు వచ్చే ఏడాది గెలిచే పుంజుతో వస్తామని శపదాలు చేస్తూ వెళ్లినట్లు తెలిపారు.
ఈ ఆటలు జరిగిన ప్రాంతాలు అన్నీ కూడా గ్రామాలకు వెలుపల ఉన్న ముళ్ళ పొదలు, అటవీ ప్రాంతాలలోనూ, చెరువుల్లోనూ కొత్తవారికి తెలిసే అవకాశం లేని ప్రాంతాల్లో జరిగినట్లు తెలిసింది. పోలీసులు నియోజకవర్గం డ్రోన్ కెమెరా నిగానీడిలో ఉందని అసాంఘిక కార్యకలాపాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్న పోలీసుల ప్రకటన పేపర్లకే పరిమితమైందని ఆచరణలో సాధ్యం కాలేదని డ్రోన్ నిగా కెమెరా మాట దేవుడు ఎరుగు క్షేత్రస్థాయిలో పోలీసుల పహారా కరువైందని ఈ విషయంలో పోలీసులు విఫలమయ్యారని ప్రజలు ఆరోపించారు

## ఘనంగా ఓబులవారిపల్లెలో గొబ్బెమ్మ సంబరాలు.



**ఓబులవారిపల్లి జనవరి 16 రిపబ్లిక్ న్యూస్.:** మండల కేంద్రం ఓబులవారిపల్లెలో ని శ్రీ కాలిక దేవి ఆలయ ప్రాంగణంలో గౌరమ్మ ఉత్సవం ఘనంగా శుక్రవారం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ ఓబిలి యంగనగారి చిన్నపరెడ్డి, ఒబిలి శ్రీనివాసరెడ్డి, ఓబిలి ప్రసాద్ రెడ్డి ఓబిలి దాసి రెడ్డి గారి సురేందర్ రెడ్డి, ఓబిలి సునీల్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది గౌరమ్మను అత్యంత సుందరముగా స్థానిక మహిళలు అలంకరించడం జరిగినది అనంతరం పాటలు మేళ తాళాలతో ఊరేగింపుగా గ్రామపుర వీధులలో ఊరేగించిన అనంతరం గొబ్బెమ్మను ఓబులవారిపల్లి పోలిమేరలో ఉన్న చెరువు నీటి మడుగులో నిమజ్జనం చేయడం జరిగినది ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ శ్రీ కాళికామాత దేవాలయం లో ధూప దీప నైవేద్యం కార్యక్రమం క్రమం తప్పకుండా జరిపిస్తున్నామని ప్రతి సంవత్సరం గుడిలో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యుల అందరి సహకారం తో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని గత పది సంవత్సరాలుగా ఆలయ కమిటీ నాకు ఇచ్చిన ఈ బాధ్యతను గౌరవంగా హుందాగా నిర్వహిస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మాజీ సర్పంచ్ గంగన్న గారి సుబ్రహ్మణ్యం రెడ్డి, నూక వెంకట సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు ఆచారి స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# కనుమ ఉత్సవ సందర్భంగా విలేకరులకు ఆత్మీయ విందు

## ముఖ్య అతిథిగా కేకే చౌదరి.



**ఓబులవారిపల్లి జనవరి 16 రిపబ్లిక్ న్యూస్.**
సంక్రాంతి సంబరాలలో భాగంగా కనుమ పండుగ సందర్భంగా విలేకరులకు ఆత్మీయ విందు రాష్ట్ర సాంస్కృతిక మండలి విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ శుక్రవారం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం రైల్వే కోడూరు మండలం నాగవరం గ్రామంలోని పంతగాని నరసింహ ప్రసాద్ స్వగృహంలో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఖాది పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి పాల్గొనడం జరిగినది, పంతగాని ఆయన కుటుంబ సభ్యులు విలేకరులకు, ముఖ్య అతిథి కేకే చౌదరికి, స్వాగతం పలికి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం నియోజకవర్గంలోని ఎలక్ట్రానిక్, ప్రింట్, యూట్యూబ్ అన్ని రంగాల పత్రిక విలేకరులకు ఆత్మీయ విందు ఇవ్వడం జరిగినది,అనంతరం పంతగాని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలియజేశారు నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వారు ఆకాంక్షించారు కేకే చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు మరియు రాష్ట్రంలో ప్రజలందరికీ సంక్రాంతి భోగి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అన్ని రంగాల పత్రిక విలేకరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు



# ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించాల్సిందే

**ఎమ్మిగనూరు జిల్లా ప్రకటించాలని 13వ రోజు కొనసాగిన దీక్షలు**

**కళ్లకు గంతలు కట్టి వినూత్న రీతిలో నిరసన తెలిపిన జేఏసి నాయకులు**

**ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి గారు ఎమ్మిగనూరు జిల్లాపై తీసుకున్న నిర్ణయం ఒక చారిత్రాత్మకం**



**ఎమ్మిగనూరు, జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో 13వ రోజు దీక్షలు కొనసాగాయి. ప్రభుత్వము స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఈ ఉద్యమం ఆగదని జేఏసీ నాయకులు తెలిపారు. ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి కోసం ఎమ్మిగనూరు జిల్లా ప్రకటనపై ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం ఒక చారిత్రాత్మకమని జేఏసీ నాయకులు హర్షించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల లోపు ఎమ్మిగనూరు జిల్లాపై ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారితో మాట్లాడుతాను అని తెలపడం ఎమ్మిగనూరు ప్రజలపై ఉండే ప్రేమ అభిమానాన్ని ఎమ్మెల్యే గారు మరోసారి చాటుకున్నారు.ముఖ్యంగా ఎమ్మిగనూరు జిల్లా ప్రకటనలో ప్రధానమైన అంశము ప్రభుత్వ ఆర్థిక భారాన్ని తగ్గించడమే అని జేఏసీ నాయకులు తెలిపారు. వేల ఎకరాల ప్రభుత్వ భూములు మరియు తాగునీటి వనరులు కర్నూలు నుండి ఆలూరు చివరి అంచల వరకు మధ్యలో ఉండే ప్రాంతం మత ఘర్షణలు లేని శాంతియుత వాతావరణమున్న ప్రాంతం ఎమ్మిగనూరు అని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ అర్హతలు ఏ నియోజకవర్గానికి ఉన్న ఆ నియోజకవర్గాన్ని ప్రభుత్వం జిల్లా చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదని జేఏసీ నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా దశలవారీగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వం దిగొచ్చేంత వరకు కూడా ఈ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్ చిన్ని ప్రసాద్ రాము రాజోలప్ప గోవిందమ్మ బతుకమ్మ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

## దర్యాప్తు చట్టబద్ధతపై సవాల్‌ను తిరస్కరించిన సుప్రీం



న్యూఢిల్లీ,జనవరి16: నోట్ల కట్టల కేసులో న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. తనను తొలగించాలని కోరుతూ వచ్చిన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఆమోదించడంతోపాటు తనపై దర్యాప్తు కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ ప్యానల్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించిన తీర్పును జనవరి 8న రిజర్వ్ చేసిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్‌సీ శర్మలతో కూడిన ధర్మాసనం నేడు వెలువరించింది.గతేడాది జస్టిస్ యశ్వంత్‌వర్మ దిల్లీ హైకోర్టులో సేవలందిస్తున్నప్పుడు తన అధికారిక నివాసంలో పెద్దఎత్తున నోట్లకట్టలు లభ్యమయ్యాయి. దానిపై అంతర్గత త్రిసభ్య సంఘం విచారణ జరిపింది. అది ఇచ్చిన నివేదిక నేపథ్యంలో పదవి నుంచి వైదొలగాల్సిందిగా సుప్రీంకోర్టు సూచించింది. ఆయన దానికి అంగీకరించకపోవడంతో పార్లమెంటులో అభిశంసనకు ప్రయత్నాలు జరిగాయి. ఈ క్రమంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లిన జస్టిస్ వర్మకు అక్కడ మళ్లీ చుక్కెదురైంది.

---------

# రోగులకు మెరుగైన సేవలు అందించండి

**-- ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి**







**ఎమ్మిగనూరు, జనవరి, 16,(రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సిహెచ్ సి ) ఆసుపత్రిని సందర్శించి, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ ( హెచ్ డి సి ) సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆసుపత్రిని ప్రస్తుతం ఉన్న 50 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, అధికంగా ప్రసవాలు చేయడం, గుండెపోటు మరియు హార్ట్ స్ట్రోక్ కేసులకు తక్షణ చికిత్స వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రత్యేకంగా స్టేమి ప్రోగ్రామ్ కింద గుండెపోటు బాధితులకు అందించాల్సిన టెనెక్టేస్ (టేనేక్టీజ్) ఇంజెక్షన్లు (ఒక్కోటి రూ.40,000 రూ.50,000 విలువైనవి) నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారూ.అలాగే ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లు, నర్సులు మరియు ఇతర సిబ్బంది ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం, అవసరమైన వైద్య పరికరాలను సి ఎస్ ఆర్ నిధుల ద్వారా సమకూర్చడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు సిహెచ్ సి ఆసుపత్రిని అత్యవసర వైద్య సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దుతామని, ముఖ్యంగా క్రిటికల్ కేసులకు తక్షణ స్పందన ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్లు మరియు వైద్య సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో హెచ్ డి సి సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఏఎంసీ చైర్మన్, స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# భిజెపి అధ్యక్ష ఎన్నికకకు రంగం సిద్ధం

## 19న నామినేషన్..20 ఎన్నికల ప్రక్రియ



న్యూఢిల్లీ,జనవరి16: భారతీయ జనతా పార్టీకి మరికొన్ని రోజుల్లో కొత్త సారథి రానున్నారు. పార్టీ నూతన అధ్యక్షుడి కోసం ఎన్నిక తేదీని భాజపా శుక్రవారం ప్రకటించింది. ఈ పదవికి జనవరి 19న నామినేషన్లు దాఖలు కానున్నట్లు తెలిపింది. ఆ మరుసటి రోజు జనవరి 20న కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు భాజపా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 19వ తేదీ మధ్యాహ్నం 2-4 గంటల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించవచ్చని లక్ష్మణ్ తెలిపారు. ఆ తర్వాత నామినేషన్ల పరిశీలన చేపడతామన్నారు. అదేరోజు
సాయంత్రం 5-6 గంటల మధ్య నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నిక అవసరమైతే జనవరి 20న పోలింగ్ నిర్వహించి విజేతను ప్రకటిస్తామన్నారు. ఈ పక్రియంతా భాజపా ప్రధాన కార్యాలయంలో జరగనుంది. కాగా.. ఇటీవల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన 45 ఏళ్ల నితిన్ నబీన్ నే పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువనాయకత్వాన్ని తయారుచేసుకోవడడంలో భాగంగా నబీన్‌కు పార్టీ సారథ్య పగ్గాలు అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. బిహార్‌కు చెందిన నితిన్ నబీన్ సిన్హాను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ గుర్తింపు సాధించారు.

# కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**వైభవంగా సంక్రాతి ప్రభల ఉత్సవం**

**భారీగా హాజరైన జిల్లా ప్రజలు**

**పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు**



**కోనసీమ,జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి ప్రభల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 476 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని వీక్షించేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. జిల్లాలోని అంబాజీపేట, అయినవిల్లి, అమలాపురం గ్రామీణ మండలాలకు చెందిన 11 ఏకాదశరుద్ర ప్రభలను ఇక్కడికి తీసుకొస్తున్నారు. గ్రామాల్లో ముహూర్తం నిర్ణయించి ఊరేగించారు. జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన విషయం తెలిసిందే. ఏటా కనుమ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభలను కొలువుదీర్చుతారు. అక్కడ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆయా గ్రామాలకు తరలివెళతాయి. వీటిల్లో టన్నులకొద్దీ బరువుండే గంగలకుర్రు, అగ్రహారం ప్రభలను స్థానిక ఎగువకౌశిక నదిని దాటించి యువకులు భుజాలపై మోసుకుని జగ్గన్నతోటకు తీసుకొస్తారు. ఈ సన్నివేశాన్ని చూసేందుకు జనం తరలివస్తారు. మిగతా వాటిని రోడ్డు మార్గంలో తీసుకొస్తారు. ఈ ఉత్సవం బందోబస్తులో 300కు పైగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసారు. ఈ ఉత్సవం కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ సంప్రదాయ ఉత్సవంలో ఏకాదశ రుద్రుల ప్రభలు 11 గ్రామాల నుంచి ఊరేగింపుగా జగ్గన్నతోటకు తరలిరానున్నాయి. వ్యాఘ్రేశ్వరం, కె.పెదపూడి, ఇరుసుమండ, వక్కలంక వంటి గ్రామాల నుంచి కూడా ప్రభలు ఊరేగింపుగా వచ్చాయి. లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు తరలి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం, స్థానిక అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జగ్గన్నతోటకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. భక్తులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు. అలాగే ప్రభల ఉత్సవంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వైద్య సిబ్బందిని కూడా ఉంచారు. ప్రభుత్వం ఇచ్చిన రాష్ట్ర పండుగ హోదాతో జగ్గన్నపేట ప్రభల ఉత్సవం ఇకపై ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

# కారు అద్దాలు పగలగొట్టి దూసుకొచ్చిన జంతువు

## తల్లి ఒడిలో నిద్రిస్తున్న నాలుగేళ్ల చిన్నారి మృతి



భోపాల్,జనవరి16:
మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఓ కుటుంబం కారులో వెళ్తుండగా.. అడవి జంతువు ఉన్నట్టుండి కారులోకి దూసుకురావడంతో ముందు సీట్లో తల్లి ఒడిలో కూర్చున్న నాలుగేళ్ల చిన్నారి మృతి చెందింది. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుణ ప్రాంతానికి చెందిన సోను జాట్ అనే వ్యక్తి సంక్రాంతి పండగను జరుపుకోవడానికి తన భార్య, నాలుగేళ్ల కుమార్తె తాన్యతో కలిసి బుధవారం వారి స్వగ్రామానికి బయల్దేరాడు. బైపాస్‌లోని దోఖంభా ప్రాంతంలో వారు కారులో వెళ్తుండగా.. రెండు నీల్‌గాయ్ జంతువులు అకస్మాత్తుగా రోడ్డు పైకి వచ్చాయి. సోను అప్రమత్తమయ్యేలోపు ఆ జంతువుల్లో ఒకటి కారు అద్దం పగలగొట్టుకుని లోపలికి దూసుకువచ్చింది. దీంతో ముందు సీటులో తల్లి ఒడిలో కూర్చున్న నాలుగేళ్ల తాన్య తలకు జంతువు కాళ్లు బలంగా తాకడంతో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. కారులో చిక్కుకున్న నీల్‌గాయ్‌ను బయటకు తీసి, చికిత్స అందిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

# దందాలు సాగిస్తున్న దండుపాళ్యం బ్యాచ్

**ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, దాడులే**

**బందిపోటు ముఠా నాయకుడిగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**టీడీపీ వాళ్లకే రక్షణ లేకుంటే.. సామాన్యుల పరిస్థితేంటి?**

**ఈ పాలేగాళ్లకు ఎవరూ భయపడొద్దు..అండగా ఉంటాం**

**వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత స్పష్టీకరణ**




**అనంతపురం ప్రతినిధి, జనవరి 16,(రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురంలో దండుపాళ్యం బ్యాచ్ తయారైందని, ఈ ముఠాకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నాయకత్వం వహిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. 19 నెలలుగా అనంతపురంలో దాడులు, దౌర్జన్యాలు, కబ్జాల పరంపర కొనసాగు తోందన్నారు. సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్ ఆశీస్సులతోనే అరాచకాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఆయన అనుచరులు చేస్తున్న దందాలను ఆయన వివరించారు.

**ప్రైవేట్ స్థలాలే కాక తాతముత్తాతల ఆస్తులను కూడా కబ్జా**

అనంత మాట్లాడుతూ...‘అనంతపురం నగరం అంటేనే ప్రశాంతతకు మారుపేరు. చాలా మంది ఇతర ప్రాంతాల వాళ్లు ఉద్యోగ రిత్యా వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఎవరు అధికారంలో ఉన్నా.. ఏ పార్టీ వాళ్లు వ్యాపారాలు చేసుకున్నా ఇక్కడ ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. కానీ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురంలో భిన్నమైన పరిస్థితి వచ్చింది. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, దాడులు, ప్రతీకార చర్యలు నిత్యకృత్యమయ్యాయి. దండుపాళ్యం అనే సినిమా తరహాలో ఈ రోజు అనంతపురంలో పరిస్థితి వచ్చింది. నగరాన్ని అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఠా నాయకుడిగా మారిపోయారు. అరాచక శక్తులు, ఇతర ప్రాంతాల నుంచి బంధువులను తెచ్చి ముఠా ఏర్పాటు చేసి ఆ ముఠాకు నాయకత్వం వహిస్తూ ఆలీబాబా అరడజను దొంగల్లా ప్రవర్తిస్తున్నారు. ఎక్కడైనా ఖాళీ జాగా కనిపిస్తే గద్దల్లా వాలిపోతున్నారు. ఆ స్థలాలకు కంచెలు వేసి తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. ఎవరైనా అది తమ స్థలం అని వస్తే బెదిరిస్తున్నారు. అధికారం అండతో పోలీసులను కూడా తనకు కావాల్సిన వాళ్లను నియమించుకుని బెదిరిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వాళ్లపై లేనిపోని ఆరోపణలు చేయడమే కాకుండా దాడులు చేసేలా దండుపాళ్యం బ్యాచ్ వ్యవహరిస్తోంది. మీరు ఎవరికైనా ఫిర్యాదు చేసుకోండి.. మాకు సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ ఆశీస్సులు ఉన్నాయని అంటున్నారు. ఎన్నికల్లో వాళ్లకు కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నాం. ఇప్పుడు సంపాదించుకోవడానికి కూడా వాళ్ల మద్దతు ఉందంటూ బెదిరించే పరిస్థితి ఇక్కడ ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలే కాకుండా తాతముత్తాతల నుంచి వచ్చిన ఆస్తులను కూడా కబ్జా చేస్తున్నారు.

**ఒకప్పుడు ఫ్యాక్షనిస్టులు ఇంతలా ప్రవర్తించలేదు**

థియేటర్‌లో సినిమా ఆడించాలన్నా.. నగరంలో వ్యాపారం చేసుకోవాలన్నా.. ఏదైనా కొత్త షోరూం ప్రారంభించాలన్నా ఎమ్మెల్యే, ఎమ్మెల్యే ఆఫీస్‌తో పర్మిషన్ తీసుకోవాల్సిన పరిస్థితి తెచ్చారు. అనంతపురం నియోజకవర్గ పరిధిలో ఇళ్లు కట్టుకోవాలన్నా ఎమ్మెల్యే కార్యాలయానికి ముట్టజెప్పాలి. అప్పుడే టౌన్ ప్లానింగ్, కమిషనర్ పర్మిషన్ ఇచ్చే దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. పోలీస్ స్టేషన్లు, తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్లినా ముందుగా ఎమ్మెల్యే ఆఫీస్‌కు వెళ్లండని చెబుతున్నారు. గతంలో ఏ పార్టీకి చెందిన వాళ్లు ఇక్కడ అధికారంలో ఉన్నా ఇలాంటి పరిస్థితి లేదు. ఒకప్పుడు ఫ్యాక్షనిస్టులు అనంతపురంలో నివాసం ఏర్పరచుకున్నా ఇంతలా ప్రవర్తించలేదు. గడిచిన 19 నెలలుగా అనేక సంఘటనలు వెలుగులోకి వచ్చాయి.

**రోడ్డు ప్రమాదంలో చనిపోతే నకిలీ పత్రాలతో ఇంటిని కబ్జా**

నారాయణపురం పంచాయతీలో బుడగజంగాలకు చెందిన 5.50 ఎకరాలు కబ్జా చేశారు. అయినా పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందించలేదు. కక్కలపల్లిలో సాక్షాత్తూ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి భరత్ బంధువులకు చెందిన 3.50 ఎకరాలు ఆక్రమించడానికి ప్రయత్నించారు. శారదానగర్‌లోనూ ఇదే పరిస్థితి. కోస్తా ప్రాంతానికి చెందిన ప్రొఫెసర్ కనకదుర్గ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. రోడ్డు ప్రమాదంలో వాళ్లు చనిపోతే నకిలీ పత్రాలు సృష్టించి ఇంటిని కబ్జా చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దందా జరుగుతోంది. అక్కడ సిబ్బందిపై దౌర్జన్యాలు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీకి చెందిన లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న కూడా బాధితురాలే.

**ఫకృద్దీన్ ముడుపులు ఇవ్వలేదని దౌర్జన్యం**

ఏళ్ల తరబడి ఎగ్జిబిషన్ నడుపుకుంటున్న టీడీపీకే చెందిన ఫకృద్దీన్ ముడుపులు ఇవ్వలేదని దౌర్జన్యం చేశారు. మద్యం షాప్‌లో ముడుపులు ఇవ్వలేదని వెంకటరమణ అనే టీడీపీ వ్యక్తికి చెందిన షాప్‌నే తగలబెట్టే పరిస్థితి వచ్చింది. ఇన్ని ఘటనలు జరిగినా ఎస్పీ, డీఎస్పీ, డీఐజీలు ముఠాకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తిని ప్రశ్నించలేదు. వాళ్ల అనుచరులపై కూడా కేసులు పెట్టలేదు. అందుకే ఎలాంటి భయం లేకుండాపోతోంది.

**ఎమ్మెల్యే,అశోక్, స్వరూప్,గంగారాం ఇంత చేస్తున్నారే..**

లాడ్జిల్లో గదులు ఇవ్వకపోయినా దౌర్జన్యాలు చేస్తున్నారు. అనంతపురంలోని లాడ్జిల్లో పేకాట, మట్కా యథేచ్ఛగా జరుగుతోంది. చివరకు టీడీపీ వాళ్ల ప్రాణాలకు కూడా రక్షణ లేని పరిస్థితి నెలకొంది. చంద్రబాబును ఒక్కటే ప్రశ్నిస్తున్నా..! అనంతపురంలో బందిపోట్ల మాదిరిగా ప్రవర్తిస్తుంటే అసలు నీ ప్రభుత్వం ఉందా? నీ ఇంటెలిజెన్స్ ఏమైంది? జిల్లాలోని ఇతర ప్రజాప్రతినిధులు, మంత్రులు నీకు చెప్పడం లేదా? కలెక్టర్లు, ఎస్పీల మీటింగుల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోలు తీస్తామంటున్నావు..! 19 నెలలుగా ఎమ్మెల్యే, అతడి బంధులు అశోక్, స్వరూప్.. గంగారాం ఇంత చేస్తుంటే ఏం చేస్తున్నావు?

**అరటికాయల మండీ వ్యాపారిపై కూడా దాడులు**

ఎప్పుడో నాలుగైదేళ్ల క్రితం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని నిమిషాల్లో అరెస్ట్ చేస్తున్న పోలీసులకు.. ఎమ్మెల్యే అనుచరులు చిక్కడం లేదంటే వాళ్ల చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. నిందితులను పోలీసులే పక్కకు పంపారు.! అధికార పార్టీ నేతల దౌర్జన్యాలపై తెలుగుదేశం పార్టీ వాళ్లే ఫిర్యాదులు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురంలో అనేక ఘటనలు జరిగాయి. చివరకు రుద్రంపేటకు చెందిన నారాయణరెడ్డి అనే అరటికాయల మండీ వ్యాపారిపై కూడా దాడులు చేశారు. మీ పార్టీ నాయకులు, కార్పొరేషన్ల చైర్మన్ల పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? బందిపోట్లకు నువ్వేమైనా లైసెన్స్ ఇచ్చావా? అందరూ పక్కాగా ప్లాన్ చేసి ఎవరి భూమి అయినా లాక్కుంటారా? జిల్లా కేంద్రంలో ఇలాంటి పరిస్థితి ఉంటే అధికారంలో ఉన్న మిగిలిన పార్టీలు ఏం చేస్తున్నాయి? ఇదే తెలుగుదేశం పార్టీ గతంలో అధికారంలో ఉన్నా ఇలాంటి పరిస్థితి లేదు. ఈ రోజు అందరూ భయపడే పరిస్థితి ఉంది. ఇప్పటి వరకు కొంత మంది మాత్రమే ఫిర్యాదులు చేశారు. ఇకపై ఎవరి భూములు ఆక్రమించినా, వ్యాపారులను బెదిరించినా మాకు చెప్పండి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాదు అనంతపురంలో శాంతి, ప్రశాంతత కోరుకునే అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు మీకు అండగా ఉంటాయి.

**పోలీసులు అధికార పార్టీ నేతలకు మడుగులు ఒత్తొద్దు**

పాలేగాళ్లకు ఎవరూ భయపడొద్దు. ఇది పాలేగాళ్ల రాజ్యం కాదు.. తస్మాత్ జాగ్రత్త..! పోలీసులు కూడా అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులు ఒత్తొద్దు. దండుపాళ్యం ముఠాలో పోలీసులు, రెవెన్యూ అధికారులు కూడా ఉన్నారు. ఈ బ్యాచ్‌లో 15 మందో.. 20 మందో ఉన్నారు. వాళ్ల లావాదేవీలు చూస్తే అన్నీ బయటకు వస్తాయి. ఈ రోజు అనుచరులను మాత్రమే కాదు.. ముఠా నాయకుడి పేరును కూడా స్వప్న (లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్), ఫకృద్దీన్ (ఎగ్జిబిషన్ నిర్వాహకుడు), మద్యం షాప్ యజమాని కూడా చెప్పారు. తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలి” అని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.

# నూతన అధ్యక్షులను సన్మానించి పార్టీ శ్రేణులు

**నూతన కమిటీల్లో యువతకు, మహిళలకు ప్రాధాన్యత -అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి పిలుపు**

**అనంతపురం ప్రతినిధి, జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్)**

గుంతకల్లు భాగ్యనగర్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అలం నవాజ్ గారి స్వగృహం నందు ఆయన మనవరాలు కేశఖండన కార్యక్రమానికి అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి, అనంతపురం సిటీ అధ్యక్షుడు షేక్ ఇమామ్, జిల్లా జనరల్ సెక్రెటరీ నబీ రసూల్ , జనరల్ సెక్రెటరీ ఖాదర్ వలీ వైస్ ప్రెసిడెంట్ ఫిరోజ్ అలీ ఖాన్ ఎం మహేంద్ర , గోపాల్ , గోపి, రహమతుల్లా, కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వైఎంఎస్ రెడ్డి , షేక్ ఇమామ్ లకు సన్మానం**

ఇటీవల రెండవసారి అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వై మధుసూదన్ రెడ్డి గారికి, కాంగ్రెస్ అనంతపురం నగర అధ్యక్షులు షేక్ ఇమామ్ గారికి పదవులు వచ్చిన సందర్భంగా వారు ఇరువురికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వారికి ఘనంగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.



**సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు**

గుంతకల్ నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన ఓ శుభ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు వై. మధు సూధన్ రెడ్డి గారికి, అనంతపురం నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి గారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గుంతకల్లు నియోజక వర్గ వ్యాప్తంగా వారికి మద్దతుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ వారి పట్ల చూపుతున్న ప్రేమకు, అభిమానానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా పార్టీ శ్రేణులను ఐక్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా త్వరలో ఏర్పాటు చేయబోయే నూతన కమిటీల్లో పనిచేసే యువతకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.

## చనాకా-కొరాటా పంప్‌హౌస్‌ను ప్రారంభించిన సిఎం

**నల్లమల సాగర్‌కు తాము వ్యతిరేకమన్న ఉత్తమ్**

నిర్మల్,జనవరి16: ఆదిలాబాద్ జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించిన సందర్భంగా భోరాజ్ మండలం హతిఘాట్‌లో చనాకా-కొరాటా పంప్‌హౌస్‌ను ప్రారంభించి ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో సిఎంతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అనంతరం నిర్మల్ జిల్లాలో సిఎం పర్యటించారు. పొంకల్ గ్రామంలో సదర్మట్ బ్యారేజీని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ చేపట్టిన నల్లమల సాగర్ కు తాము వ్యతిరేకమని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిస్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దీనిపై పోరాటం చేస్తున్నామని తెలిపారు. గోదావరి జలాల్లో చుక్క నీరు కూడా వదులుకునేది లేదని అన్నారు. నిర్మల్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన మంత్రి.. తుమ్మిడిహట్టి నుంచి గ్రావీటి ద్వారా సుందిళ్ల ప్రాజెక్టుకు తరలిస్తామని చెప్పారు. సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని తరలిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెనాక కోరాట బ్యారేజి కోసం మరో వంద కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు- మంత్రి ఉత్తమ్. చెనాక కోరాట బ్యారేజికి మాజీ మంత్రి రామచంద్రా రెడ్డి పేరు , సదర్ మఠ్‌కు పి.నర్సారెడ్డి పేర్లు పెడుతున్నట్లు చెప్పారు. పీపీ ప్రాజెక్టు, మత్తడి, కుప్టి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. 27 ప్యాకేజీలకు రూ.97 కోట్లతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.



# కొత్త చట్టంతో గ్రామీణ అభివృద్ధి వేగవంతం

**జిల్లా అధ్యక్షులు కొనగశీడ్ల రాజేష్**

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపితం**

**ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయ్**



**అనంతపురం కార్పొరేషన్, జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** వికసిత్ భారత్ లో భాగంగా విబిజీ రామ్ జి కొత్త చట్టం గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. శుక్రవారం రహదారులు, భవనాల శాఖ భవనంలో బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్,బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

**రైతులకు నష్టం వాటిల్లుతుందని ఒక విష ప్రచారం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత భారత్ 2047 లక్ష్యంగా 2025 లో పార్లమెంట్ లో బి బి జి రామ్ జి ( వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) ఆమోదించబడిందని, ఇది నిగసిత భారత్ లక్ష్యసాధన దిశలో ఇది ఒక విప్లవా త్మకమైనదని పేర్కొన్నారు. మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా వచ్చిన ఈ చట్టం గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేస్తుందని సూచించారు. అందులో భాగంగా అవినీతిని నిర్మూలిస్తుందని, ఉపాధి దినాలను 100 నుంచి 125 కు పెంచుతుందన్నారు. జీవినోపాది , ఆస్తుల సృష్టితో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపితం చేస్తుందని తెలియ చేశారు. కానీ ప్రతిపక్షాలు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం లు దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు రైతులకు నష్టం వాటిల్లుతుందని ఒక విష ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వికిసత జీ రామ్ జీ పథకాన్ని గ్రామీణ ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తూ దేశం మొత్తం కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్, ఎస్ ఈ మోర్చా జిల్లా అధ్యక్షులు మళ్ళొబులు, సీనియర్ ఒలేటి రత్నమయ్య,ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, సోమయ్య, పాల్గొన్నారు.

# కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

కొత్తకోట,జనవరి16: కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటన శుక్రవారం అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటలో జరిగింది. ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ ఘాట్ రోడ్డులో కొండపై నుండి కిందకు దిగుతున్న కారు ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం ధ్వంసమయ్యింది. అయితే పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఘాట్ రోడ్డుపై సూచిక బోర్డులు లేకపోవడంతోనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

---------------

# తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చోరీలు

**ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు**

అనంతపురం,జనవరి16: తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్టు చేసినట్లు శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ డిఎస్పి తెలిపారు. డియస్పి నరసింగప్ప తెలిపిన వివరాల మేరకు.. సోమందేపల్లి పెనుకొండ, గోరంట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని ఈ దొంగలు దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. చోరీ కేసులు నమోదు చేసి ప్రత్యేక పోలీసులు బృందం దర్యాప్తు చేపట్టిందన్నారు. గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న అనంతపురం కు చెందిన కోటయ్య, శాలి అనే ఇద్దరు వ్యక్తులను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా మూడు మండలాల్లో చేసిన వరుస చోరీలకు పాల్పడింది వారేనని గుర్తించారు. 8 ఇళ్లలో దొంగతనాలం చేసింది ఈ ఇద్దరే అని పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన వారి నుంచి రూ.30 లక్షల విలువచేసే బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు. అనంతరం నిందితులను పెనుకొండ కోర్టులో హాజరు పర్చారు. చోరీ కేసులను చేదించిన పోలీసులను డిఎస్పి అభినందించారు.

# రాష్ట్రాల పురోగతి లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు !

**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
మరో పక్షం రోజుల్లో కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్ మరోమారు బడ్జెట్ కసరత్తులో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించారు. ఆయా రాష్ట్రాల మంత్రులు వారివారి రాష్ట్రాల్లో ఉన్న అవసరాలను, నిధుల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భట్టి విక్రమార్క, పయ్యావుల కేశవుఉల హాజరై తమ అసవరాలను, ఆకాంక్షలను వెల్లడంచారు. అయితే ఏటా కేటాయింపులు చేస్తున్నా..ఇప్పటి వరకు ప్రకటించిన కేటాయింపులు, ఖర్చులపై స్పష్టత లేదు. ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారో తెలియదు. అలాగే అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ కేటాయింపులు ఉండాలి. బడ్జెట్ అంటే అభివృద్ధి దివఘూ చర్యలు ఉండాలి. అనుకూల రాష్ట్రాలకు ఒక రకంగా, తమ పార్టీ పాలనలో లేని రాష్ట్రాలను మరో రకంగా చూసే విధానాలకు పాతరేయాలి. బడ్జెట్ అందరికి సమాన హక్కుగా ఉండాలి. అది దేశ ప్రగతిని ప్రతిఫలించాలి. తమకు మద్దు ఇస్తున్న పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, మిగతా రాష్ట్రాలను మరో రకంగా చూసు విధానం సరికాదు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరగనుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్ట్రాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది. పన్నుల వాటాను 3.89 శాతం నుండి 1.92 శాతానికి తగ్గించింది. ఈ చర్య వల్ల 2024–25 ఆర్థిక సంవత్సరంలోనే కేరళ ప్రజలు 27 వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా మనో 9వేల కోట్లను ఆ రాష్ట్రం కోల్పోయింది. త్వరలో ఎన్నికలు జరగనున్నఈ రాష్ట్రంలో ఈ తరహా రాజకీయ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ సత్యాగ్రహం చేయాల్సి వచ్చింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక



దిగ్బంధనంపై కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పెదవి విప్పక పోవడం పచ్చి అవకాశవాద రాజకీయం తప్ప మరోటి కాదు. ఏమైనప్పటికీ ఈ తరహా ఏకపక్ష విధానాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. లేని పక్షంలో ఈ తరహా ఆందోళనలు మరిన్ని రాష్ట్రాల్లో చోటుచేసుకునే అవకాశం ఉంది. బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా

దాక్షిణ్యాలపై ఆదారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనేక విషయాలను నిర్మలా సీతారామన్ ముందుంచారు. ఫ్యూచర్ సిటీ, నవోదయలు, మూసీ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, ఎస్సీఆరెస్పీకి జాతీయ హోదా ,ట్రిపుల్ ఆర్ వంటి అనేక అంశాలను, నిధుల కేటాయింపులను ప్రస్తావించారు. వీటికి కేంద్రం బ్జడెట్‌లో ఏ రకమైన స్పందన చూపిస్తుందో చూడాలి. అలాగే ఎపికి చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారికాదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. నిధుల కేటాయింపుల్లో సమతుల్యత పాటించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్రాల మధ్య సయోధ్య సాధ్యం అవుతుంది.

# చట్టవిరుద్ధంగా వాకీటాకీల విక్రయం

**అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు సంస్థలకు షాక్ -ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై రూ.44లక్షల వరకు జరిమానా**

న్యూఢిల్లీ,**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈ–కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ.44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ–కామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0–446.2 బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది. మిగతా వాటి





దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్ , అమెజాన్ , మీషో , జియో మార్ట్ తదితర ఈ–కామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించి నట్లు అఅఖం తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ.10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున ÷న్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడించింది.

# సంక్రాంతి సెలవుల ముగింపు

**తిరుగు ప్రయాణాలకు సన్నాహాలు -ట్రాఫిక్ జామ్ లేకుండా వాహనాల మళ్లింపు**

నల్లగొండ,**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
సంక్రాంతి సంబురాల ముగింపుతో పల్లెలకు వెళ్లిన వారు ఇళ్లకు చేరే సమయం ఆసన్నమైంది. శని, ఆదివారాల్లో నగరాలకు బయలుదేరనున్నారు. ఈ క్రమంలో రోడ్లు జామ్ కాకుండా, ట్రాఫిక్ చిక్కులు ఏర్పడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు మళ్లీ పట్నం బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - విజయవాడ హైవేపై రద్దీని తగ్గించేందుకు నల్గొండ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు.హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల, పెద్ద కాపర్తి వద్ద ÷÷–లఓల్గ÷వర్ నిర్మాణ పనులు జరుగుతుండటతంతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉన్నందున దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.



ప్రయాణికులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.దారి మళ్లింపు వివరాలు ఇలావున్నామి. గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను గుంటూరు, మిర్యాలగూడ, హాలియా, కొండమల్లేపల్లి,చింతపల్లి,మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలలను మాచర్ల,నాగార్జునసాగర్, పెద్దవూర,కొండపల్లేపల్లి, చింతపల్లి–మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లిస్తారు. నల్లగొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను నల్లగొండ,మర్రిగూడ బై పాస్ -మునుగోడు , నారాయణపూర్– చౌటుప్పల్ (ఎన్.హెచ్ 65)మీదుగా హైదరాబాద్ తరలిస్తారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలను కోదాడ–హుజూర్‌నగర్–మిర్యాలగూడ–హాలియా–చింతపల్లి–మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. ఎన్.హెచ్ 65 విజయవాడ -హైదరాబాద్ రహదారి పై చిట్యాల,పెద్దకాపర్తిలో ఫ్లై ఓవర్ నిర్మాణాలు జరుగుతున్నందున ట్రాఫిక్ జామ్ అయిన పక్షంలో చిట్యాల నుంచి భువనగిరి గుండా హైద్రాబాద్ మళ్లించడం జరుగుతుంది.ఈ మార్గాల ద్వారా వెళ్లడం వల్ల ప్రధాన రహదారి విజయవాడ, హైద్రాబాద్ పై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, ప్రయాణికులు గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవచ్చని పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

**పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించిన మంత్రి జూపల్లి**

హైదరాబాద్**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
):తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈ షో జరుగనుంది. తెలంగాణ పర్యాటక, సంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ హాట్ ఎయిర్ బెలూన్ షోను ప్రారంభించారు. ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న 300 మంది సందర్శకులకు హాట్ ఎయిర్ బెలూన్లలో రైడ్‌కు అనుమతి ఇవ్వనున్నారు. అలాగే సాధారణ ప్రేక్షకులకు నైట్ గ్లో షో ఓపెన్‌గా ఉండనుంది. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ టికెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. వయస్సు, రైడ్ రకాన్ని బట్టి ధరలు రూ.500




నుంచి రూ.1500 వరకు ఉండనున్నాయి. ÷ూగా.. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు ఇంటర్నేషనల్ కైట్ / స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో సందర్శకులు కైట్ ఫెస్టివల్‌లో పాలుపంచుకున్నారు. అలాగే జనవరి 16, 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాద్‌లో తొలి హాట్ ఎయిర్ బెలూన్ ఈవెంట్‌గా రికార్డు సృష్టిస్తోంది. పరేడ్ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి రంగురంగుల బెలూన్లు ఆకాశంలో కనువిందు చేయనున్నాయి.

# నీరవ్ మోడీ కేసులో ఈడి దర్యాప్తు

**ఛోక్సీ తనయుడు రోహన్‌కు కూడా సంబధం**

**ఢిల్లీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు ఇడి వివరాలు**

న్యూఢిల్లీ,**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ.వేల కోట్లు ఎగవేసి పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీ కేసుపై ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఎనిమిదేళ్లుగా కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు తాజాగా కీలక విషయం వెల్లడించారు. ఈ మనీలాండరింగ్ కేసులో మెహుల్ ఛోక్సీ కుమారుడు రోహన్



చోక్సీకి కూడా సంబంధం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు దిల్లీలోని అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వివరాలు వెల్లడించారు. మెహుల్ చోక్సీ డైరెక్టర్‌గా ఉన్న లస్టర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీలో రోహన్ చోక్సీకి 99.99 శాతం వాటా ఉందని.. ఈ కంపెనీ నిధులను వారు విదేశాలకు మళ్లించడానికి ఉపయోగించుకున్నారని దర్యాప్తులో తేలినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు. నగదు అక్రమ చలామణిలో రోహన్ చోక్సీ చురుకుగా పాల్గొన్నట్లు తగిన ఆధారాలు ఉన్నాయన్నారు. దీంతో అతడి ఆస్తులను అటాచ్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రోహన్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులను కూడా విచారించడానికి ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వా–బార్బుడాకు వెళ్లగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ప్రస్తుతం నీరవ్ లండన్‌లోని జైల్లో ఉన్నాడు. వారిని భారత్‌కు తీసుకురావడానికి విదేశాంగ అధికారులు ఆయా దేశాల అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

# మరోమారు పాక్ కవ్వింపు చర్యలు

**సరిహద్దుల్లో డ్రోన్లతో దాడి చేసే యత్నం**

న్యూఢిల్లీ,**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
ఓ వైపు భారత్‌తో స్నేహ సంబంధాలు కొనసాగిస్తాం అంటూనే.. పాకిస్థాన్ మరోవైపు కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. గురువారం రాత్రి జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి రెండు పాక్ డ్రోన్లు సంచరించినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. డ్రోన్ల కదలికలు చూసిన వెంటనే భారత సైన్యం స్పందించి యాంటీ–డ్రోన్ ఆపరేషన్ చేపట్టడంతో అవి వెనుదిరిగాయి. ఈ వారంలోనే ఇలా జరగడం మూడోసారి అంటున్నారు. పాకిస్థాన్‌కు భారత్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరికలు జారీ చేసిన కొద్ది గంటల్లోనే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. గణతంత్ర దినోత్సవం వేడుకల నేపథ్యంలో సరిహద్దుల్లో భద్రతా దళాలు పహారా కాస్తున్నాయి. డ్రోన్ల కదలికల తర్వాత ఆ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించి, భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మంగళవారం రాత్రి, రాజౌరి జిల్లాలోని నియంత్రణ రేఖ (ఒక్షఅ) దాటి భారత భూభాగంలోకి వచ్చిన అనుమానిత పాక్ డ్రోన్లను అడ్డగించడానికి ఆర్మీ సిబ్బంది కాల్పులు జరిపారు.

# వైట్‌హైజ్‌లో ట్రంప్‌తో కొరినా మచాడో భేటీ

**తనకు దక్కిన నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అందచేత**

వాషింగ్టన్,**జనవరి, 16(,రిపబ్లిక్ న్యూస్):**
వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మారియా కొరినా మచాడో గురువారం వైట్ హౌజ్‌లో అధ్యక్షుడు ట్రంప్‌ని కలిశారు. ఈ సందర్భంగా తన నోబెల్ శాంతి బహుమతి పురస్కారాన్ని ట్రంప్ నకు అందజేశారు. సమావేశం అనంతరం ఈ విషయాన్ని మచాడో స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా మచాడో మాట్లాడుతూ.. 'చరిత్రలో రెండు వందల ఏళ్ల తర్వాత, బొలివర్ వారసులు వాషింగ్టన్ వారసుడికి ఒక పతకాన్ని తిరిగి ఇస్తున్నా.. ఇది మన స్వేచ్ఛ పట్ల ఆయన ప్రత్యేక నిబద్ధతకు గుర్తింపుగా నా నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్ నకు అందజేస్తున్నా' అని వ్యాఖ్యానించారు. వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో,



ఆయన భార్యను ఇటీవల అమెరికా సైనిక దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మచాడోతో భేటీ అనంతరం ట్రంప్ స్పందిస్తూ.. 'మారియా కొరినా మచాడోను కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఆమె ఎన్నో కష్టనష్టాలను ఎదిరించి నిలిచిన గొప్ప మహిళ, ఇన్నాళ్ళు ప్రపంచ శాంతి కోసం నేను చేసిన కృషిని గుర్తించి ఆమె తన నోబెల్ పురస్కారాన్ని నాకు బహుమతిగా ఇచ్చారు.. థ్యాంక్యూ మరియా.. అంటూ తన ట్రూత్ సోషల్ వేదికగా తెలిపారు. గత ఏడాది అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని.. దానికి తాను పూర్తి అర్హుడని నానా హంగామా చేశారు. కానీ, నోబెల్ బహుమతి మాత్రం ట్రంప్‌నకు దక్కలేదు. 2025 లో నోబెల్ బహుమతి వెనుజువెలా ప్రతిపక్ష నేత కొరినా మచాడోకి దక్కింది.

# అభివృద్ధి లో అవినీతి లేని రాయికల్ పట్టణాన్ని ఏర్పాటు చేస్తాం: జనసేన

**రాయికల్ పట్టణం జనవరి 16( రిపబ్లిక్ న్యూస్)**
ప్రజాలా సమస్య గురించి పోరాడటానికి జనసేన పార్టీ ఆవిర్భవించింది ప్రజల శ్రేయస్సు అవినీతి లేని సమాజం కావాలని పోరాటం చేయడం అవసరం
ప్రజల కొరకు పట్టణాలలో అభివృద్ధి జరగాలంటే ప్రతిపక్షంలో ఉండి కూడా పోరాటాలు చేయాలని నిర్ణయించుకున్న పార్టీ జనసేన పార్టీ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ మునిసిపాలిటీ ఎన్నికలలో జనసేన అధినేత కొణిదల పవణ్ పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్రంలో మున్సిపాలిటీలలో పోటీ చేయాలని నిర్ణయంతో జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపాలిటీలో మొట్టమొదటిసారి ఎన్నికల్లో పోటికి సిద్ధమై పట్టణ ప్రజల శ్రేయస్సు కొరకై ప్రజలతో అంకితభావంగా ఉండాలని మేము ఓడిన గెలిచిన ప్రజా ఉద్యమంలో ముందుంటామని జనసేన తెలిపింది ముఖ్యంగా రాయికల్ పట్టణంలో మున్సిపాలిటీ ఏడు సంవత్సరాలు లోపు అవుతుంది కానీ అభివృద్ధి శూన్యం మురికి కాలువలు అలాగే ఉన్నాయి సిసి రోడ్లు పూర్తికాలేవు కొత్తగా మునిసిపాలిటీ ప్రకటించిన తర్వాత మొదటిసారి ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలకు 25 కోట్లు అభివృద్ధి పనుల కొరకు వెచ్చించారు కానీ అభివృద్ధి జరిగింది అనేది అప్పటి పాలకవర్గంకే తెలుసు ఇంతవరకు దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలి మా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతిపై జరిగిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అదే పనులు ఎక్కడైనా అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు రాయికల్ సమస్యలు అనేకం ఉన్నాయి ముఖ్యంగా మురికి కాలువలు సిసి రోడ్లు స్మశాన వాటికకు పోయే మార్గంలో సిమెంట్ రోడ్డు వెయ్యాలని లైటింగ్ ఉండాలని ఏ వాడలో కూడా పూర్తికాని లైటింగ్ వ్యవస్థను మేము పూర్తి చేయాలని అలాగే రాయికల్ పెద్ద చెరువు ను మరమ్మత్తు




చేస్తూ చెరువు కట్టపై లైటింగ్ ఏర్పాటు చేస్తామని మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటుచేసి ప్రజలకు బోటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక కేంద్రాన్ని వెంటనే ప్రారంభిస్తామని విద్యార్థుల కొరకై రాయికల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేద్దామని పిల్లల ఆటల కొరకై క్రీడ మైదానం ఏర్పాటు చేస్తామని రాయికల్ మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది అవినీతితో నిండిపోయిందని దాన్ని రూపుమాపుతామని పట్టణంలో 18 ఫిట్ల నుండి 60 ఫీట్ల వరకు రోడ్డును వెడల్పు చేసి కొత్తగా ఎవరు ఇల్లు నిర్మించుకున్న పట్టణంలో 18 ఫిట్లు తగ్గించకుండా 60 ఫీట్లు రోడ్డు చేస్తామని ప్రతి వాడలో మూడు రోడ్లు నాలుగు రోడ్లు కలిసిన కాడ తప్పనిసరిగా ప్రజా నల్లాలు ఏర్పాటు చేస్తామని శనివారం మార్కెట్ను ఏదో ఒక చోటుకు తరలిస్తామని ప్రజలకు అసౌకర్యం లేనివిధంగా రాయికల్ తీర్చిదిద్దుతామని ముఖ్యంగా రాయికల్ కోతుల బెడద కుక్కల బెడద ఎక్కువ ఉన్నది కాబట్టి వాటి కొరకై రాయికల్ పట్టణంలో 12 మందితో ఒక కమిటీ వేసి కమిటీ అధ్యక్షుడు ద్వారా పట్టణ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి దానికి నిధులు కూడా రాయికల్ పురప్రముఖులు కలిసి దానికి నిర్ణయం తీసుకుంటాం
అన్య మతాలకు సహకరిస్తామని రాయికల్ పట్టణానికి బస్సు హైదరాబాదు నుండి నేరుగా లేదని దానిని పునరుద్ధిస్తామని పట్టణ ఆటో యూనియన్ వాళ్లకు అన్ని విధాల సహకరిస్తామని ఇంతవరకు ఇందిరమ్మ ఇల్లు రాణి వారు ఎంతో మంది ఉన్నారని భూమి కొందామంటే డబ్బులు లేక వారి కొరకై రాయికల్ పట్టణ భూస్వాములతో మాట్లాడి వారి కోరిక మేరకు స్థలాన్ని ఇచ్చిన వారి పేరుపై ఆ కాలనీ పేరు పెట్టి ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు చేస్తామని. మరియు ప్రతి ఒక్క ఊరిలో జంబి గద్దె ఉంది మన ఊరిలో లేదు జంబి గద్దె ఏర్పాటు చేయడం జరుగుతుంది. దేవాలయాలకు మసీదులకు చర్చిలకు అన్ని మతస్తులకు తగ్గట్టుగా అక్కడ ప్రార్థన స్థలాల వద్ద మెర్క్యురి లైట్లు ఏర్పాటు చేస్తామని రాయికల్ పట్టణానికి బస్టాండ్ లేక అంగడి బజార్లో బస్సు షెల్టర్ నిర్మిస్తామని అలాగే మండల రెవెన్యూ ఆఫీస్ దగ్గర ఉన్న బస్టాండ్ ను ఉపయోగములకు తీసుకొస్తామని బస్సులు నేరుగా ఎమ్మార్వో ఆఫీసు దగ్గర ఉన్న బస్టాండ్ లోకి పోయి అంగడి బజారు మీదుగా గాంధీ చౌక్ నుండి శివాజీ విగ్రహము వరకు నేరుగా ప్రతి బస్సును పోయే విధంగా చూస్తామని ప్రజలకు అసౌకర్యం కల్పించకుండా చూస్తామని మాదిగ కుంటను పూర్తి చేసి అక్కడ పట్టణ అభివృద్ధి కొరకై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని దాని ద్వారా వచ్చే ఆదాయం పట్టణ అభివృద్ధి కొరకై వినియోగిస్తామని పట్టణంలో అందరికీ త్రాగునీరు అందిస్తామని ఇప్పుడు ఉన్న ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేస్తామని మన పంచముఖ లింగేశ్వర స్వామి ఆలయానికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తో తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఆలయ నిధులతో అభివృద్ధి చేయడానికి పవన్ కళ్యాణ్ రాయికల్ పంచముఖ లింగేశ్వర ఆలయానికి తీసుకోవచ్చి అభివృద్ధి కొరకై పాటు పాడతాం అని జనసేన నిర్ణయాన్ని రాయికల్ పట్టణ ప్రజల ముందు ఉంచుతున్నాం

## "రైతు" క్షేమంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని

### రాయికల్ లో సంక్రాంతి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి





రాయికల్ పట్టణం జనవరి 16( రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బసవన్న నృత్యాలతో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అనేది రైతులు ఆనందంగా జరుపుకునే పండుగ అని రైతు క్షేమంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు వచ్చిన కొంత ధాన్యం దానం చేయడం అలవాయితీగా కొనసాగుతుందని పండుగ ధాన్యం అంతా మన ఇంటికి వచ్చినట్టుగా భావిస్తామని తెలిపారు తాను ఒక రైతు బిడ్డనాని వ్యవసాయమే తన ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు రైతుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రంగపేటలో జరుగుతున్న కబడ్డీ పోటీలకు

### రు= 5000 ఆర్థిక సాయం చేసిన జగిత్యాల నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్





**రాయికల్ పట్టణం జనవరి 16( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల నియోజకవర్గం సారంగాపూర్ మండలం రంగపేట గ్రామం లో నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ కబడ్డీ టీంలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి ప్రోత్సహించిన జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కశీ జనార్దన్ కబడ్డీ పోటిల్లో పాల్గొనున్న జట్టులకు శుభాకాంక్షలు తెలిపారు టోర్నమెంట్ సజావుగా జరగాలని ఆకాంక్షించారు యూవత కలిసి కట్టుగా ఉండాలని విజయశీ అపజయలతో సంబంధం లేకుండా స్పోర్టివ్ గా తీసుకువాలని సూచించారు ప్లేయర్స్ యువత అందరు ఉత్సాహంగా పాల్గొని కబడ్డీ టోర్నమెంట్ నీ విజయవంతం చేయాలన్నారు ఈ కబడ్డీ టోర్నమెంట్ ఆటల కార్యక్రమం లో జనసేన పార్టీ జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు బొల్లి రాము రంగంపేట గ్రామ సర్పంచ్ ఎదుల శేఖరు గ్రామ 7వ వార్డు మెంబర్ తుమ్మల విజయకుమార్ జనసేన నాయకులు బెక్కం ప్రవీణ్ రమేష్ దండవుల రమేష్ తదిరతులు పాల్గొన్నారు

## జగిత్యాలలో హోమ్ మేడ్ పేరిట మోసం



**రాయికల్ పట్టణం జనవరి 16( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల పట్టణంలో హోమ్ మేడ్ పేరుతో కస్టమర్లను మోసం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన నవీన్ కొత్త బస్టాండ్ వద్ద ఉన్న రాజు స్వీట్ కి వెళ్లి ఇంట్లో తయారు చేసిన పచ్చడి అని నమ్మి ఒక ప్రముఖ కంపెనీలో కిలో 180కి ఉండగా 400 కు కొనుగోలు చేశాడు. ఇంటికి చేరుకొని సీసా మూత తీసి చూస్తే హోమ్ మేడ్ అని చూపించిన పచ్చడిపై అసలు ఓ కంపెనీకి చెందిన సీట్ మార్కు ఉండటంతో మోసం బయటపడింది

## రాయికల్ మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా

### రాయికల్ మున్సిపల్ ఏర్పడి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి జరగలేదు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి





**రాయికల్ పట్టణం జనవరి 16( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల రాయికల్ పట్టణంలోని స్థానిక వివిఎస్ ఇందూరి గార్డెన్స్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి మీడియా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూరాయికల్ మున్సిపల్ ఏర్పడి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ఆశించిన అభివృద్ధి జరగలేదుప్రజలకు కనీస అవసరాలైన వీధి దీపాలు, తాగునీరు,డ్రైనేజీ వ్యవస్థ అందించడంలో కూడా ప్రస్తుత పాలకులు విఫలమయ్యారుగత ప్రభుత్వ వైఫల్యాల వల్ల మనకు రావలసిన అగ్నిమాపక కేంద్రని వేరే నియోజకవర్గానికి తరలించినప్పుడు ఇక్కడి నాయకులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు అలాగే 'పెద్ద చెరువు' సుందరీకరణ పనులు నేటికీ పూర్తి కాకపోవడం విచారకరంమాదిగ కుంట దుర్వాసన వల్ల దోమల ఉధృతి పెరిగి, ప్రతి ఏటా రాయకల్ ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న నాయకులు పట్టించుకోవడం లేదుడబల్ బెడ్ రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయి వాటిని ఇప్పటివరకు పూర్తి చేయలేదుడబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మీ రాజకీయ లబ్ధి కోసం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకుంటున్నారుపట్టణంలో డిగ్రీ కాలేజీ బిల్డింగ్ ఉన్నప్పటికీ, తగినంత స్టాఫ్ బోధన సిబ్బంది లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వెంటనే విద్యా సౌకర్యాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు
రాయికల్ పట్టణంలో వైకుంఠధామంలో డంపింగ్ యార్డ్ నిర్వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పట్టణంలోని వైకుంఠధామాలను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని కోరారు.రాయికల్ పట్టణ ప్రజలు చాలా చైతన్యవంతులని, వారు అన్ని అంశాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు
గతంలో జరిగిన ఎంపీ మరియు ఎమ్మెల్యే ఎన్నికల్లో సాధించిన మెజారిటీని స్ఫూర్తిగా తీసుకుని, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు
కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసి, రాయకల్ మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేయాలని కోరారుఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, కునారపు భూమేష్, కడార్ల శ్రీనివాస్,మచ్చ నారాయణ,వాసం రామ,బన్న సంజీవ్,సమల్ల సతీష్,అల్లె నర్సయ్య, బొడుగం శ్రీకాంత్ మరియు పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరూరా సంక్రాంతి సంబరాలు

- మహానందిలో మహా వైభవంగా సంక్రాంతి ఉత్సవాలు
- పార్వేట పరుగు పందెంలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు
- మహానందిలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు
- మహానందీశ్వర దంపతులకు విశేష అభిషేక, తిరుమంజన పూజలు





**మహానంది, జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది పుణ్యక్షేత్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా భోగి, మకర సంక్రాంతి, కనుమ పురస్కరించుకుని వేడుకలు వైభవంగా చేసుకున్నారు. మకర సంక్రమణం సందర్భంగా మహానంది ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని, ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ, వేద పండితులు, అర్చకులు





మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి మూల మూర్తులకు ఉత్తరాయణ పుణ్యకాల అభిషేక, అర్చనలు, ఉత్సవ మూర్తులకు తిరుమంజన సేవ ఘనంగా నిర్వహించారు. పురాతన ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా మహానందిలో నిర్వహించిన హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్రంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలనే సంకల్పంతో లోక కళ్యాణార్థం మహానందిలోని గోశాలలో ఉన్న కపిల గోవుతో పాటు గోవులకు విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. కనుమ పండుగ సందర్భంగా శ్రీ సీతా లక్ష్మణ హనుమత్సమేత కోదండ రామస్వామి వార్ల పార్వేట ఉత్సవం వైభవంగా సాగింది. పార్వేట ఉత్సవం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. మహానందిలో నిర్వహించిన పరుగుపందెంలో చల్లా తేజ గెలుపొందారు. పూజా కార్యక్రమాల్లో ఏఈఓ మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, పి .సుబ్బారెడ్డి, ఎం .నీలకంఠేశ్వర రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా బాదుల్లా స్వామి సరిగెత్తు వేడుకలు

## భారీగా తరలివచ్చిన జనం




**బండి ఆత్మకూరు, జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోనీ పెద్ద దేవళాపురంలో బాధుల్ల స్వామి సరిగెత్తు వేడుకలు వైభవంగా జరిగాయి. రెండు రోజుల పాటు భక్తుల ప్రత్యేక పూజల అనంతరం సరిగెత్తు వేడుకలు శుక్రవారం రాత్రి ముగిశాయి. వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం రాత్రి భక్తులు మేల తాళాలు మంగళ, వాయిద్యాల మధ్య పూలతో తయారు చేసిన సుస్కాలు స్వామివారికి సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. తర్వాత భక్తులు సమర్పించిన సుస్కాలతో స్వామి వారినీ ప్రత్యేక అలంకరణ చేశారు. కాదా తెల్లవారుజామున స్వామివారిని నేల తాళాలు మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపు గావించారు. ఈ క్రమంలో భక్తులు అగ్నిగుండంలో నడుచుకుంటూ వెళ్లి స్వామి పైన ఉన్న భక్తి భావాన్ని చాటుకున్నారు. ఇదే రోజు సాయంత్రం స్వామివారిని మేళ తాళాలు మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపు గావించి సమీపంలోని బావిలో ఖననం చేశారు. సరిగెత్తు వేడుకలకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా పెద్దదేవలాపురం గ్రామం బంధువులతో కలకలలాడింది. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.



# హోరాహోరీగా ఎద్దుల బల ప్రదర్శన

## విజేతగా నిలిచిన అలగనూరు వృషభలు



**బండి ఆత్మకూరు ,జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-** సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పెద్దదేవలాపురం గ్రామంలోని వరదరాయ స్వామి ఆంజనేయస్వామి ఆలయాల చైర్మన్ జయదేవ దత్త ఆయన తండ్రి విశ్వశర్మల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహించారు. రెండో రోజు నిర్వహించిన న్యూ కేటగిరి విభాగంలో 9 జతల వృషభలు పాల్గొన్నాయి. హోరాహోరీ సాగిన ఈ పోటీల్లో నంద్యాల జిల్లా మిడుతూరు మండలం అరగనూరు గ్రామానికి చెందిన రోలీ మేడం వృషభలు విజేతగా నిలిచి మొదటి బహుమతి రూ 40 వేలు దక్కించుకున్నాయి. కడప జిల్లా పెద్దముడియం మండలానికి చెందిన రాచమల్లు శాన్విక రెడ్డి, సంఘవికా రెడ్డి వృషభలు రెండో బహుమతి రూ 30 వేల రూపాయలు దక్కించుకున్నాయి. వీటితోపాటు మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన వృషభాలకు కూడా నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

## చలో ఖమ్మం మహా సభలకు తరలిరండి - ప్రధాన కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ పిలుపు

**అనంతపురం ఆత్మకూరు, జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంగా సిపిఐ శత జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు.కళాకారుల నృత్య ప్రధర్శనతో లక్షలాది మందితో భారీప్రదర్శన జరుగుతున్నది సీపీఐ చేస్తున్నఅనేకపోరాటాలు, దున్నేవానికిభూమిహక్కు,అనేనినాదముతో భూస్వామ్య విదానాన్ని రద్దుచేయాలని రైతుల పక్షాలన నిలచి రైతులకు భూమి హక్కులను సాదించిపెట్టడములో కీలకపాత్ర వహించిందన్నారు.



**మతోన్మాద శక్తుల దాడులకు బలైంది కమ్యూనిస్టులే**

ప్రజలందరికీ విద్యా, వైద్యం ప్రభుత్వమే అందించాలని, శాశ్వత నివాసాలు కల్పించాలని పోరాటాలు చేస్తుందన్నారు.ఉపాధి హక్కు, అడవులపై గిరిజనులహక్కు దేశంలో ప్రభుత్వ పాలన గురించి తెలుసుకునే హక్కు ప్రజలకు కావాలని పోరాడిందని కమ్యూనిస్టులే అన్నారు. దేశములో మతోన్మాద, కులోన్మాద శక్తులు, ఏర్పాటు శక్తులకు వ్యతిరేకంగా పోరాడి వారి దాడులకు బలైంది కమ్యూనిస్టులే అని సూచించారు. శ్రామిక ప్రజలను సమీకరించి మహోజ్వల పోరాటాలను సీపీఐ నిర్వహించిందన్నారు.

**ఎర్రజెండా వంద సంవత్సరాల వేడుకలు**

భూ సంస్కరణలను చట్టం కోసం భూమిలేని పేదలకు భూ పంపిణీ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలే ముఖ్య కారణమన్నారు. అటవీ, బంజర్లును పేదలకు పంపిణీ చేసివారికీ సాగుపట్టాలు పంపిణీ చేయించిందన్నారు. సీపీఐ పార్టీ అనేకమైన పోరాటాలుచేసి పేదప్రజల మన్ననలుపోందిందని, కావున పేదల ఎర్రజెండా వంద సంవత్సరాల వేడుకలు ఖమ్మం జిల్లా కేంద్రములో ఘనంగా జరగనున్నాయన్నారు.కావున పేద, బడుగు, బలహీన, వర్గాల ప్రజలు సీపీఐ నాయకులు , ప్రజా సంఘాల నాయకులు అన్ని వర్గాల ప్రజలు అందరు హాజరై శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయడానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కబడ్డీ విజేత పెద్దదేవలాపురం జట్టు




**బండి ఆత్మ కూరు, జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-** సంక్రాంతి పర్వదినం బాదుల్లా స్వామి సరిగెత్తు వేడుకలు పురస్కరించుకొని మండల పరిధిలోని పెద్దదేవలాపురం గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మారు 30 పైగా జట్లు పాల్గొన్నాయి. గత రాత్రి నుంచి పోరా హోరీగా సాగిన కబడ్డీ పోటీల్లో పెద్దదేవలాపురం జట్టు 2 పాయింట్లు తేడాతో బిలకలగూడూరు జట్టుపై గెలుపొంది విజేతగా నిలిచింది. గెలుపొందిన విజేతలకు ఆర్గనైజర్లు శివ స్వాములు బహుమతులు ప్రధానం చేశారు.

# దీపికకు అరుదైన గౌరవం

## అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికకు రాష్ట్రపతి ప్రత్యేక ఆహ్వానం

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, జనవరి 16,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరకు చెందిన భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికకు అరుదైన గౌరవం దక్కింది. న్యూఢిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకలకు హాజరు కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమెకు అధికారికంగా ఆహ్వానం పంపారు.అంధుల క్రికెట్‌లో తన అద్భుత ప్రదర్శనతో దేశానికి గర్వకారణంగా నిలిచిన దీపిక, యువతకు ప్రేరణగా నిలిచారు.కష్టాలను జయించి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన ఆమె సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందించింది.ఈ ఆహ్వానం శ్రీ సత్యసాయి జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణంగా మారింది.దీపిక సాధించిన విజయం ప్రత్యేక ప్రతిభకు, పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తోంది.



# క్రీడల్లో గెలుపోటములు సహజం

## .. చియ్యేడు బండి గోపాల్

### ఘనంగా సంక్రాంతి సంబరాలు ముగింపు కార్యక్రమం



**అనంతపురం క్రీడలు, జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** క్రీడల్లో గెలుపోటములు సహజమని చియ్యేడు గోపాల్ అన్నారు. చియ్యేడు గ్రామంలో గ్రామస్తులు నిర్వహించిన సీజన్ 5 క్రీడా పోటీల ముగింపు సభలో చియ్యేడు బండి గోపాల్ మాట్లాడుతూ.....యువకుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు చియ్యేడు గ్రామం యువకులను ప్రోత్సహిస్తుందన్నారు.ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా భవిష్యత్తులో మరింత కృషి చేయాలన్నారు. క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. అనంతరం చియ్యేడు బండి గోపాల్ బహుమతులు ప్రదానం చేశారు. క్రికెట్ మ్యాచ్ లో ప్రతి సిక్స్ కు రూ.500 చొప్పున అయన ప్రదానం చేశారు

# దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు

# సుబ్బారెడ్డి మృతికి నివాళి

## సుబ్బారెడ్డి మృతి నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘానికి తీరని లోటు: డాక్టర్ రవి కృష్ణ.

## రెండున్నర దశాబ్దాలుగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేసిన సుబ్బారెడ్డి





**నంద్యాల బ్యూరో, జనవరి 16,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, గతంలో డివిజన్ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సుదీర్ఘకాలం దివ్యాంగుల సంక్షేమానికి కృషిచేసిన కె.వి.సుబ్బారెడ్డి గురువారం స్వగ్రామం కొత్తపల్లిలో అస్వస్థతతో మృతి చెందడం జరిగింది. శుక్రవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం తదితరులు సుబ్బారెడ్డి గృహానికి వెళ్లి నివాళు లర్పించారు.మధ్యాహ్నం నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సంతాప సభలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ సుబ్బారెడ్డి తన వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దివ్యాంగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. 70% పైగా వైకల్యం ఉన్నప్పటికీ స్వంతంగా ఇంటి దగ్గర కిరాణా దుకాణం నడిపి కుటుంబ పోషణ భారాన్ని తన భుజస్కందాలపై మోసిన ధైర్యశాలి అని కొనియాడారు.అనేక సంవత్సరాలు భవాని మాల ధరించి కనకదుర్గమ్మ ఆలయాన్ని పట్టుదలతో ,ఆత్మవిశ్వాసంతో వెళ్లి దర్శించేవాడని గుర్తు చేశారు.దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకుడిగా సంఘం అభివృద్ధికి, దివ్యాంగుల సంక్షేమానికి రెండున్నర దశాబ్దాలుగా సుబ్బారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఆయన మృతి దివ్యాంగుల సంక్షేమ సంఘానికి తీరని లోటుగా మిగిలి పోతుందనీ, సుబ్బారెడ్డి మృతి తీవ్ర ఆవేదన కలిగిస్తున్నదన్నారు.సుబ్బారెడ్డి మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ సంతాప సభలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతో పాటు సంఘం ప్రతినిధులు రామలింగం, వెంకటరావు, హనీఫ్ ఖాన్, షాహినూర్, మధు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, సభ్యులు తోట శ్రీనివాస్, వాసు,రామయ్య,ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, కళారాధన సభ్యులు శివరామిరెడ్డి, రామస్వామి, బాలచంద్రుడు, సూర్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com